RNI: TELTEL12215

https://www.youtube.com/@PrabhathaSuryuduNews

https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు    జాతీయ తెలుగు దినపత్రిక

www.prabhathasuryudu.com

తెలంగాణ    ఎడిటర్ : చెరుకు ఉపేందర్    బుధవారం 26-03-2025

సంపుటి : 2    సంచిక : 288    పేజీలు : 8    వెల రూ. :5/-



## ఫిరాయింపు ఎమ్మెల్యేల తీరుపై సుప్రీం అసహనం

6 లో



# కొత్త మద్యం పాలసీలోనూ వాడీవేడీ చర్చ

- బెల్టు తీయాలన్న వేముల ప్రశాంత్ రెడ్డి
- ఆదాయం కోసం అడ్డగోలుగా లిక్కర్ ధరలు పెంచారన్న వేముల
- కొత్త మద్యం పాలసీ విత్ డ్రా చేయాలని డిమాండ్
- మీరు రేషన్ షాపుల్లోనూ లిక్కర్ అమ్మారన్న మంత్రి శ్రీధర్ బాబు
- హరితహారంలో హానికర కోనోకార్పస్ చెట్లు
- మాజీమంత్రి వేముల వ్యాఖ్యలపై స్పీకర్ వెల్లడి

2 లో

“ కొత్త మద్యం పాలసీ, బెల్టు షాపుల నిర్వహణపై అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మధ్య వాగ్వాదం చోటు– చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ రేట్లు అడగోలుగా పెంచుతోందని, కొత్త మద్యం పాలసీని వెంటనే విత్ డ్రా చేసుకోవాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం.. కొత్త బ్రాండ్లు.. కొత్త బీర్లు, కొత్త బార్లు, కొత్త పబ్ లు ఇదేనా ప్రభుత్వ పాలసీ అని ప్రశ్నించారు.



అసెంబ్లీకి ముట్టడికి యత్నించిన

## న్యాయవాదులు

### అడ్డుకున్న పోలీసులు

తెలంగాణ అసెంబ్లీ దగ్గర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. నిన్న న్యాయవాది హత్య ఘటనపై నిరసనగా అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు.

3 లో



## పదవులు రాకుంటే అసంతృప్తి సహజమే: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

తానూ అసంతృప్తితోనే ఉన్నానన్న జీవన్ రెడ్డి

మంత్రివర్గ విస్తరణకు అధిష్ఠానం పచ్చజెండా

ఈ నేపథ్యంలో జీవన్ రెడ్డి వ్యాఖ్యలకు ప్రాధాన్యత

2 లో



ఆధార్ తరహాలో

## హెల్త్ డిజిటల్ కార్డులు

ఏడాదయినా కార్యరూపం దాల్చని పథకం

విద్యారంగంపై

## తీవ్ర నిర్లక్ష్యం

- రిక్రూట్‌మెంట్లు పెరిగినా..డ్రాపౌట్స్ పెరగడమేమిటి
- ప్రభుత్వ తీరును నిలదీసిన బిజెపి ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి
- తమ హయాంలో విద్యావ్యవస్థను పటిష్టం చేశామన్న హరీష్ రావు



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

టీచర్ల రిక్రూట్ మెంట్ జరిగినా.. ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ ఔట్స్ పెరగడం ఏమిటని తెలంగాణ అసెంబ్లీలో బీజేపీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ప్రభుత్వ విద్యా వ్యవస్థపై తీవ్ర విమర్శలు చేశారు. బడ్జెట్ పద్దులుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా వాడీవేడి చర్చ సాగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 26 వేల మందిని మాత్రమే రిక్రూట్ చేసిందని, ఇక కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే క్రెడిట్ తీసుకుంటుందని రాకేశ్ రెడ్డి విమర్శించారు. అంతమందిని రిక్రూట్ చేశారని చెబుతున్నారు. కానీ గతంలో ఒక్కటే కాలేజీ ఉండేది. ఇప్పుడు 100కు పెరిగాయి. కానీ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మౌలిక సదుపాయాలు ఇంకా గణనీయంగా అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు. ఆయన తన ప్రసంగంలో విద్యా వ్యవస్థలో ఏర్పడిన లోపాలను ఎత్తిచూపారు. పదేళ్లలో 6,000 ప్రభుత్వ స్కూళ్లు మూతపడ్డాయని, గత ఏడాది లోపలే 1,800 స్కూళ్లు మూతపడిన విషయం గమనార్హమని చెప్పారు. అప్పుడు బంగారు తెలంగాణ అని చెప్పారు, ఇప్పుడు వజ్రాల

మిగతా 2లో



## క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు గుల్ల

### ఆత్మహత్య చేసుకున్న యువకుడు

### ఆత్మహత్య పరిష్కారం కాదన్న సజ్జనార్

మేడ్చల్ జిల్లా గౌడవెల్లి గ్రామానికి చెందిన 24 ఏళ్ల సోమేశ్ క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సోమేశ్ తల్లిదండ్రులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకొని తన కొడుకు సోమేశ్ తెల్లవారు 4గంటలకు ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. తమ ఇంటి సమీపంలోని గౌడవెల్లిలో రైల్ ట్రాక్ పై పడుకొని ఆత్మహత్య చేసుకున్నడన్నారు. లక్షల్లో సోమేశ్ క్రికెట్ బెట్టింగ్ పెట్టాడని తెలిపారు. గతంలో తమ కూతురు వివాహం కోసం సోమేశ్ అప్పు చేశాడని అప్పు తీర్చామన్నారు. అందరితో బాగానే మాట్లాడాడని.. రాత్రి ఏం జరిగిందో? ఎవరు టార్చర్ చేశారో

మిగతా 2లో



పిఎం కిసాన్ సమ్మాన్‌లో

## అనర్హుల ఏరివేత ప్రక్రియ


ఇప్పటికే రూ.416 కోట్లు రికవరీ చేశాం

లోక్‌సభకు వెల్లడించిన మంత్రి చౌహాన్

2 లో

పార్లమెంట్ వర్షాకాల

## సమావేశాల్లో ఐటి బిల్లు



- సెలెక్ట్ కమిటీ ముందుకు నివేదిక
- ప్రసాదాలపై జిఎస్టీ ఎత్తివేత
- ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

2 లో

## ఏప్రిల్‌లో మెగా డిఎస్సీ

- మేలో తల్లికి వందనం అమలు
- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పనిచేయాలి
- 2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం
- రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి
- ప్రజా సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యం కావాలి
- విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలి
- కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు ఇర్దేశం



3 లో

బట్టలు విప్పుడు..

## కత్తులు దూసుడు

- అసెంబ్లీ సమావేశాలపై మల్లారెడ్డి వ్యాఖ్యలు
- స్పీకర్ ప్రసాద్‌కుమార్ వ్యాఖ్యలు బాధ కలిగించాయి : ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి
- బీఆర్ఎస్ వాయిదా తీర్మానం



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

మాజీ మంత్రి మల్లారెడ్డి ఎప్పుడు ఉన్నది ఉన్నట్టు మాట్లాడటం ఆయన నైజాం. ఆయన పలు విచిత్రంగా స్టేజీలమీద, విలేకరుల సమావేశాల్లో పలు కామెంట్లు చేస్తుంటారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలమీద మంగళవారం కామెంట్ చేశారు. అప్పటి అసెంబ్లీ సమావేశాలు.. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల మధ్య వ్యత్యాసాలను చెప్పుకొచ్చారు. గతంలో అసెంబ్లీని ప్రజలు ఆసక్తిగా చూసేవారని అన్నారు. ఇప్పుడు మాత్రం బట్టలు

మిగతా 3లో

# పదవులు రాకుంటే అసంతృప్తి సహజమే: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

పదవులు రాకుంటే ఎవరికైనా అసంతృప్తి కలగడం సహజమేనని, ప్రస్తుతం తాను కూడా అసంతృప్తితోనే ఉన్నానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు అధిష్ఠానం ఆమోదం తెలిపిందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నిన్న పార్టీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కే.సీ. వేణుగోపాల్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మంత్రివర్గ విస్తరణతో పాటు తాజా రాజకీయ అంశాలపై చర్చించారు.

# ఆధార్ తరహాలో హెల్త్ డిజిటల్ కార్డులు

**ఏడాదయినా**
**కార్యరూపం దాల్చని పథకం**


హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆధార్ కార్డు తరహాలో డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డులు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏడాది కింద ప్రకటించారు. అయినా నేటికీ అది కార్యరూపం దాల్చలేదు. ప్రజల హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని కెసిఆర్, రేవంత ప్రకటించినా ఇద్దరూ మాటతప్పారు. గతేడాది జులై నుంచి హెల్త్ ప్రొఫైల్ కార్డులను ఇస్తామని రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం, ప్రజలు గర్వించేలా పనిచేస్తామన్నారు. ఆధార్ నెంబర్ తరహాలో ఒక్కో పౌరుడికి స్మార్ట్ కార్డు వంటి హెల్త్ ప్రొఫైల్ కార్డు ఇస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన చికిత్స అందించేందుకు వీలుగా డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ కార్డును ప్రత్యేక నంబర్‌తో అనుసంధానం చేయనున్నారు. హెల్త్ ప్రొఫైల్ కార్డుపై ఉన్న నెంబర్ గానీ.. పేరు గానీ ఎంటర్ చేయగానే.. ఆ వ్యక్తికి సంబంధించిన వైద్య సేవల వివరాలు తెలుస్తాయనా అన్నారు. దీని వల్ల వారు ఏ వైద్యుడిని సంప్రదించినా.. వారివారి ఆరోగ్య స్థితిగతులను వెంటనే తెలుసుకునే వీలు ఉంటుందని.. మెరుగైన వైద్యసేవలు పొందేందుకు కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. కానీ ఏడాది గడిచింది. దీనిపై అడుగు ముందుకు పడలేదు. కనీసం చర్చ లేదు. ఎక్కడా కార్యాచరణ కానరావడం లేదు.

# విద్యారంగంపై తీవ్ర నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ అంటున్నారు. కానీ విద్యారంగం మాత్రం దిగజారిపోతోంది. 1931 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు లేకుండా ఉన్నాయి. ఇన్ని వేల కోట్ల బడ్జెట్ పెట్టినా పరిస్థితి మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కూళ్లపై ప్రజలు నమ్మకం కోల్పోతున్నారు. స్కూళ్లలో ఒకటే బాత్రూం ఉంటుంది, అక్కడ పందులు తిరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు ఎలా ప్రభుత్వ స్కూళ్లలో చదవగలరని అన్నారు. తల్లిదండ్రులు అప్పు చేసి ప్రైవేట్ స్కూళ్లకు పంపించాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాలని పైడి రాకేశ్ రెడ్డి అన్నారు. విద్యాశాఖ సీఎం వద్ద ఉంది. కానీ సీఎం దగ్గర చాలా పనులు ఉంటాయి. కాబట్టి ఈ శాఖను మరొకరికి అప్పగిస్తే మంచిది. ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని మెరుగుపరిచే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. లేకపోతే డ్రాప్ ఔట్స్ సంఖ్య ఇంకా పెరుగుతుందని ఎమ్మెల్యే సూచించారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి సీనియర్ సభ్యుల సూచనలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రిటైర్డ్ ఆఫీసర్ల సహాయంతో పాఠశాలల నిర్వహణను మెరుగుపర్చాలన్నారు రాకేశ్ రెడ్డి. స్కూళ్లకు కాంపౌండ్ వాల్, శుభ్రమైన వసతులు కల్పించాలని, బడ్జెట్ కేటాయింపులను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇకపోతే ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలకు అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. తాము ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలవా అని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు హరీశ్ రావు సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ జరగలేదని మంత్రి శ్రీధర్ బాబు సత్యదూరం మాటలు మాట్లాడారు. నేను ఛాలెంజ్ వేస్తున్నా.. బీఆర్ఎస్ హయాంలో 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి.. 8 వేల ఉద్యోగాలు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, మరో 18 వేల ఉద్యోగాలు గురుకులాల్లో నియామకాలు చేసినం. 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే ఒక్కటి కూడా భర్తీ చేయలేదని శ్రీధర్ బాబు మాట్లాడడం సరికాదు. ఇక రెండో విషయానికి వస్తే.. ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయని మా సబితక్క అడిగితే.. 79 స్కూల్స్ తెరిపించామని బాగానే చెప్పారు. కానీ కాంగ్రెస్ పాలనలో మూతబడ్డ 1913 స్కూళ్ల సంగతి ఎందుకు మాట్లాడరని అడుగుతున్నానని మంత్రి శ్రీధర్‌బాబును హరీశ్‌రావు ప్రశ్నించారు.



# క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు గుల్ల

మొదటిపేజీ తరువాయి

తెలియదన్నారు. మనోవేదనకు గురై సోమేశ్ సూసైడ్ చేసుకున్నాడని.. తమకు కడుపుకోత మిగిల్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జరిగిన ఈ అన్యాయం ఎవరి కుటుంబంలో జరగకూడదని ఆ తల్లిదండ్రులు తెలిపారు. బెట్టింగ్ యాప్స్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. సోమేశ్ చనిపోయే ముందు స్నేహితులకు వాట్సప్‌లో లొకేషన్ షేర్ చేశాడని.. తామంతా లొకేషన్‌కి వెళ్లేసరికి మృతదేహం పడి ఉందని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విషాద ఘటనపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. సమస్య ఏదైనా సరే.. ఆత్మహత్య అనేది పరిష్కారం కాదు అని యువతకు సూచించారు. బెట్టింగ్ భూతాన్ని పూర్తిగా నిర్మూలించడానికి సజ్జనార్ అవిరామ కృషి చేస్తున్న విషయం తెలిసిందే. సజ్జనార్ తన ఎక్స్ ఖాతాలో ఈవిధంగా రాసుకొచ్చారు. 'ఆన్ లైన్ బెట్టింగ్ భూతానికి వ్యసనపరులై బలవన్మరణాలకు పాల్పడకండి. ఆలోచించండి.. మీరు క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వల్ల మీ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఎంతటి క్షోభను అనుభవిస్తారో ఆలోచించండి. సమస్య వచ్చినప్పుడు దాని నుంచి ఎలా బయటపడాలో అన్వేషించాలే తప్ప.. చనిపోవాలనే ఆలోచనే రాకూడదు. ఉన్నది ఒక్కటే జీవితం. ఏం సాధించిన అందులోనే. జీవన ప్రయాణంలో ఒక్కసారి కిందపడితే.. సర్వం కోల్పోయినట్లు కాదు కదా. అముల్యమైన జీవితాన్ని అర్ధాంతరంగా కాలదన్నుకోవద్దు. చీకటి వెలుగులా నిత్యం కష్టసుఖాలు అందర్నీ వెంటాడుతూనే ఉంటాయి. కష్టకాలంలో బాధలను ఇతరులతో పంచుకోవాలి. పరిష్కార మార్గాలు వెతకాలి. ఎంత కష్టం వచ్చినా ఎల్లకాలం ఉంటుందా? చనిపోయినంత మాత్రాన సమస్యలు టక్కున మాయమవుతాయా!?.. బలవన్మరణం వద్దు.. బతికి సాధించడమే ముద్దు' అని యువతకు సూచించారు.

# కొత్త మద్యం పాలసీనూ వాడీవేడీ చర్చ

హైదరాబాద్,ప్రభాతసూర్యుడు:

కొత్త మద్యం పాలసీ, బెల్టు షాపుల నిర్వహణపై అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ రేట్లు అడ్డగోలుగా పెంచుతోందని, కొత్త మద్యం పాలసీని వెంటనే విత్ డ్రా చేసుకోవాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం.. కొత్త బ్రాండ్లు.. కొత్త బీర్లు, కొత్త బార్లు, కొత్త పబ్‌లు ఇదేనా ప్రభుత్వ పాలసీ అని ప్రశ్నించారు.
రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపులు తీసేయాలని డిమాండ్ చేశారు. ఆదాయ మార్గాన్ని పెంచేందుకు బెల్టు షాపులను పెంచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనికి శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలోనే అడ్డగోలుగా.. ఇష్టానుసారంగా మద్యం అమ్మకాలు జరిపారని ఫైర్ అయ్యారు. ఆఖరికి రేషన్షాపుల్లో కూడా లిక్కర్ సేల్స్‌కు పర్మిషన్ ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందన్నారు. బెల్టుషాపులపై వారు తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని సెటైర్ వేశారు. బెల్టు షాపులు తామే తెచ్చామని ప్రశాంత్ రెడ్డి ఒప్పుకోవడం సంతోషకరం. బెల్టు షాపులు మేం పెంచలేదు. అలాంటివి మేం ఎంకరేజ్ చెయ్యబోం. ప్రభుత్వంలో లీకేజెస్ ఉండొద్దు అనే ఆదాయం పెంచుతామన్నం. బీఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా ఇష్టారాజ్యాంగ చౌక షాపుల్లో మద్యం అమ్మకాలు జరిగాయి. ఎక్సైజ్ శాఖలో లీకేజెస్ లేకుండా సర్కార్ చేపడుతుంది. అడ్మినిస్ట్రేషన్ లో రీఫామ్ తెస్తాం. దీని వల్ల రెవెన్యూ పెంచుకుంటాం' అని శ్రీధర్ బాబు తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో బెల్టు షాపులను ప్రోత్సహించదన్నారు. బెల్టు షాపులను బీఆర్ఎస్ హయాంలోనే తెచ్చామని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సభలో ఒప్పుకోవడం సంతోషకరమన్నారు. ఎక్సైజ్ శాఖలో లీకేజెస్ లేకుండా సర్కార్ చేపడుతుందన్నారు. గత సంవత్సరం రూ38 వేల కోట్ల ఆదాయం టార్గెట్ పెట్టుకుంటే ......ఈ సంవత్సరం రూ. 50 వేల కోట్లుగా పెట్టుకున్నారన్నారు.
ఇది చాలా బాధాకరమన్నారు. గతంలో కంటే రూ. 18వేల కోట్లు ఆదాయం పెంచాలని ప్రభుత్వం అనుకుంటుందన్నారు.. ఎన్నికల మానిఫెస్టో లో బెల్ట్ షాప్ లు తీసేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తుకు పెట్టుకోవాలని సూచించారు.. ఆదాయం పెరగాలి అంటే ఎక్కువ మందు అమ్మాలి.....ఎక్కువ అమ్మాలి అంటే షాపుల సంఖ్య పెంచాలి కదా అన్నారు. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ నుండి తప్పుకొని బెల్ట్ షాపు లు పెంచే పనిలో ఉందని విమర్శించారు. కొత్త ప్రభుత్వం..కొత్త బ్రాండ్లు..కొత్త బీర్లు, కొత్త బార్లు ,కొత్త పబ్ లు ఇదేనా ప్రభుత్వ పాలసీ అని ప్రశ్నించారు. బెల్టు షాపులు తీసేయాలని డిమాండ్ చేశారు. ఆదాయ మార్గాన్ని పెంచేందుకు బెల్టు షాపులను పెంచే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఈ పాలసీని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆదాయం పెంచడం కోసం ప్రభుత్వ జీవితాలను ఛిద్రం చేస్తారా అని మండిపడ్డారు.

# పిఎం కిసాన్ సమ్మాన్‌లో అనర్హుల ఏరివేత ప్రక్రియ

న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు:

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో అనర్హుల ఏరివేతను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, చట్టబద్ధ పదవుల్లో ఉన్నవారు అనర్హులు. అయితే దీనికింద లబ్ధి పొందితే వారి నుంచి రికవరీ చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం సూచించింది. ఈ పథకం ద్వారా లబ్ధిపొందే రైతుల కోసం రిజిస్ట్రేషన్ పక్రియ నిరంతరం కొనసాగు తుందని, పీఎంకిసాన్ ఆన్‌లైన్ పోర్టల్‌లో స్వయంగా రిజిస్టర్ చేసుకోవచ్చని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడిరచారు. దీనిని రైతులకు ఉపయుక్తంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోన్నది. ఈ క్రమంలో ఇప్పటి వరకు అనర్హుల నుంచి రూ.416 కోట్లు రికవరీ చేసినట్లుశివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడిరచారు. లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పీఎం కిసాన్ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికి రూ.6వేలను మూడు విడతల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. 2019లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 19 విడతల్లో రూ.3.68లక్షల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని కేంద్ర ప్రభుత్వం వెల్లడిరచింది. అయితే, ఈ పథకం ప్రారంభంలో స్వీయ ధ్రువీకరణ ఆధారంగా లబ్ధిదారుల పేర్ల నమోదుకు అనుమతించారు. ఇప్పటికే 100శాతం ఆధార్ సీడిరగ్ పూర్తిచేయగా.. ఆధార్, ఆదాయపన్ను శాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖల వద్ద ఉన్న సమాచారంతో అనర్హులను ఏరివేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో గుర్తించిన అనర్హుల పేర్లను బట్టి వారి నుంచి రికవరీ చేస్తున్నారు.

# డిజిటల్ అరెస్టుల కట్టడికి కేంద్రం చర్యలు తీసుకుంటోంది

- **లోక్ సభలో వెల్లడించిన కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్**
- **ఇప్పటివరకు 7.81 లక్షల సిమ్ కార్డులు డీయాక్టివేట్**
- **83 వేల వాట్సాప్ ఖాతాలు నిలిపివేత**
- **2,08,469 ఐఎమ్ఈఐలను బ్లాక్ చేసిన ప్రభుత్వం**



హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

డిజిటల్ అరెస్టుల పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారి ఆట కట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు తీసుకున్న చర్యల్లో భాగంగా ఫిబ్రవరి 7.81 లక్షల సిమ్ కార్డులను, 83 వేల వాట్సాప్ ఖాతాలను నిలిపివేసినట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ లోక్‌సభలో వెల్లడించారు. నకిలీ పత్రాలతో సిమ్ కార్డులు పొంది డిజిటల్ మోసాలకు పాల్పడుతున్న వారి ఆగడాలను అరికట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని బండి సంజయ్ తెలిపారు. అంతేకాకుండా, 2,08,469 ఐఎమ్ఈఐలను కూడా ప్రభుత్వం నిలిపివేసిందని అన్నారు. ప్రతి ఫోన్‌కు కేటాయించే ప్రత్యేక సంఖ్య ఐఎమ్ఈఐ అని, డిజిటల్ అరెస్టుల కోసం వినియోగిస్తున్న 3,962 స్కైప్ ఐడీలను, 83,668 వాట్సాప్ ఖాతాలను భారత సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ గుర్తించి బ్లాక్ చేసిందని వివరించారు. 2021లో సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటైందని, దీని ద్వారా ఇప్పటివరకు 13.36 లక్షలకు పైగా ఫిర్యాదులు అందాయని, సుమారు రూ. 4,386 కోట్లు కాపాడగలిగామని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులే లక్ష్యంగా జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించామని బండి సంజయ్ తెలిపారు. డిజిటల్ నేరాలకు సంబంధించి ఫిర్యాదు చేయడానికి సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (https://cybercrime.gov.in) అందుబాటులో ఉందని, దీని ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారని, సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని అధికారులు చర్యలు చేపడతారని వివరించారు.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు

న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు:

కొత్త ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చకు చేపట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై చర్చలకు నిర్మలా సీతారామన్ సమాధానంఇస్తూ, ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని తెలియజేశారు. సెలెక్ట్ కమిటీ తన నివేదికను పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు సమర్పించవలసి ఉంది. 'మేము దానిని వర్షాకాల సమావేశాల్లో చేపడతామని మంత్రి తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూలైలో మొదలై ఆగస్టు వరకు సాగుతుంటాయి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందిన తరువాత డిజిటల్ రికార్డును కూడా మదింపునకు పరిగణనలోకి తీసుకోనున్నట్లు సీతారామన్ చెప్పారు. 1961 చట్టంలో డిజిటల్ ప్రస్తావన లేనందున అది తరచు వివాదాస్పదం అవుతోందని, జనం కోర్టును ఆశ్రయించి, పాస్‌కోడ్‌ను పంచుకోకుండా రక్షణ కోరుతున్నారని ఆమె తెలిపాను. 'అందువల్ల డిజిటల్ ఒక వివాదంగా మారుతోంది. ఇప్పుడు ఉన్న ఆ లోటును కొత్త ఆదాయపు పన్ను బిల్లులో భర్తీ చేస్తున్నాం. బిల్లు సెలెక్ట్ కమిటీ ముందు ఉందని ఆమె చెప్పారు. తనిఖీ, స్వాధీనం కేసుల్లో ఆన్‌లైన్ ట్రేడిరగ్, పెట్టుబడి ఖతాలు సహా వర్చువల్ డిజిటల్ స్పేస్, కంప్యూటర్ సిస్టమ్‌ల అందుబాటు కోడ్‌ను అధిగమించే అధికారాలను పన్ను అధికారులకు కొత్త బిల్లు దత్తం చేస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టం పరిమాణంలో సగం ఉన్న సరళీకృత ఆదాయపు పన్ను బిల్లు దావా అవకాశాన్ని, కొత్త అన్వయాన్ని కనిష్ఠ స్థాయికి చేర్చడం ద్వారా పన్నును కచ్చితత్వం చేస్తుందని ఆదాయపు పన్ను శాఖ ఇంతకు ముందు తెలియజేసింది. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరిస్తామని నిర్మలాసీతారామన్ వివరించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడిరచారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు ఎలాంటి జీఎస్టీ వర్తించబోదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ లేదా డిజిటల్ పన్ను ను కూడా రద్దు చేయనున్నట్లు ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అస్థిర పరిస్థితులను తొలగించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025 కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇదీ ఉంది. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తామని అమెరికా బెదిరిస్తున్న నేపథ్యంలో.. గూగుల్, మెటా, ఎక్స్ వంటి సంస్థలకు అనుకూలంగా ఉండేలా ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ తొలగించాలనే ప్రతిపాదన తీసుకొచ్చినట్లు నిపుణులు భావిస్తున్నారు.

# ఏప్రిల్ 3న తెలంగాణ కొత్త మంత్రుల ప్రమాణం..?

- **తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం గ్రీన్ సిగ్నల్**
- **నలుగురు కొత్త మంత్రులు ప్రమాణం స్వీకారం చేసే అవకాశం**
- **ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మంత్రివర్గంలో చోటు**

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. నలుగురు కొత్త మంత్రులు ప్రమాణం స్వీకారం చేయనున్నారు. ఏప్రిల్ 3న వీరి ప్రమాణ స్వీకారోత్సవం ఉంటుందని తెలుస్తోంది. ఇక నలుగురు మంత్రుల్లో ఇద్దరు బీసీలు, రెడ్డి, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మంత్రివర్గంలో చోటు దక్కనున్నట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐసీసీ వివరాలు తీసుకుందని తెలుస్తోంది. రెడ్డి సామాజిక వర్గంలో రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డిలో ఒకరికి మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉంది. ఎస్సీలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి... బీసీ సామాజిక వర్గంలో ఆది శ్రీనివాస్, శ్రీహరి ముదిరాజ్‌లకు చోటు దక్కే అవకాశం ఉందని సమాచారం. మొత్తం ఆరు ఖాళీల్లో నాలుగింటిని భర్తీ చేసే అవకాశం ఉంది. ఒకవేళ మరో స్థానం భర్తీ చేయాలనుకుంటే మైనారిటీ వర్గానికి చెందిన ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు చోటు దక్కే అవకాశం ఉంది.

# ఏప్రిల్‌లో మెగా డిఎస్సీ

అమరావతి,ప్రభాతసూర్యుడు:




ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. మంగళవారం కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడుతూ.. డీఎస్సీపై స్పష్టత ఇచ్చారు. ఏప్రిల్ మొదటి వారంలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రకటిస్తామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణతోనే డీఎస్సీ పోస్టుల భర్తీ ఉంటుందన్నారు. పాఠశాలల ప్రారంభం నాటికి పోస్టింగ్‌లు ఇవ్వాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి వెల్లడిరచారు. అలాగే మే నెల నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సచివాలయంలో రెండు రోజుల పాటు జరగనున్న కలెక్టర్ల సదస్సులో మాట్లాడుతూ.. కలెక్టర్లు జిల్లా ముఖ్య నిర్వహణా అధికారులు అంటూ..ఏసీ రూమ్‌లకు కలెక్టర్లు పరిమితం కావద్దన్నారు.. సమస్యల పరిష్కారంలో కలెక్టర్లది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే అందరి లక్ష్యమని వెల్లడిరచారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని అందరం కలిసి గాడిలో పెట్టాలన్నారు. రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన తమ విధానమని తెలిపారు. కలెక్టర్లు దర్పం ప్రదర్శించడం కాదని.. క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. సంక్షేమ పథకాలు లేకపోతే పేదరిక నిర్మూలన జరగదన్నారు. సంక్షేమం అమలు చేయాలంటే అభివృద్ధి జరగాలని అన్నారు. అప్పులు తెస్తే ఎంతకాలం కొనసాగిస్తామని ప్రశ్నించారు.
వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు ఆమోదించలేదని.. అందుకే ప్రజలు కూటమికి తిరుగులేని తీర్పు ఇచ్చారన్నారు. ఐదేళ్లకు ఒకసారి ప్రజలు తీర్పు ఇస్తారన్నారు. 9 నెలల్లో అనేక హామీలు అమలు చేస్తూ వస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా రూ.4 వేలు పించన్ లేదు.. మనం ఇస్తున్నామన్నారు. దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలకు పెంచామని చెప్పుకొచ్చారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని అన్నారు. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌తో అమరావతి అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్న క్యాంటీన్లతో రూ.5కే భోజనం అందిస్తున్నామని.. దీపం 2 కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. చెత్త పన్నును తొలగించామని తెలిపారు. 2027కు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడిరచారు. విజన్ 2047పై ప్రధానంగా కలెక్టర్లు దృష్టి పెట్టాలన్నారు.. పెన్షన్లను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది అన్నారు.. సోలార్ పవర్‌లో భాగంగా 20 లక్షల మందికి సోలార్ పవర్ ఇవ్వడంలో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భవిష్యత్ ను ప్లాన్ చేసే పనిలో కలెక్టర్లు ఉండాలని స్పష్టం చేశారు.. ప్రజల్లో అత్యంత ప్రభావం కలిగించే వ్యక్తి కలెక్టర్.. కెరీర్‌లో కలెక్టర్... చీఫ్ సెక్రెటరీకి ఇవే ముఖ్యం అన్నారు.. ఇక, రొటీన్‌గా ఉంటే ఏడాది అవుతుంది.. మరో నాలుగేళ్లు కూడా గడిచిపోతాయి అన్నారు. ఈ ప్రభుత్వం.. సంక్షేమం.. అభివృద్ధి.. సుపరిపాలన... ఈ మూడు గుర్తుండాలి.. ప్రజలు ఆనందంగా ఉండాలంటే సంక్షేమం కావాలి.. పెన్షన్ల విషయంలో ప్రభుత్వం చాలా ఉదారంగా ఉంది.. కేవలం పెన్షన్ల కోసం ఏడాదికి 33 వేల కోట్లు అవుతోందని వెల్లడిరచారు. అమరావతి అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్..ప్రజల్ని ప్రోగ్రెస్ లో భాగస్వామ్యం చేయాలన్నారు.. 20 లక్షల మందికి సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తాం.. ఎట్టి పరిస్థితుల్లో కలెక్టర్లు.. సోలార్ రూఫ్ టాప్ పై దృష్టి పెట్టాలన్నారు.. ప్రీ మాన్‌సూన్ పోస్ట్ మాన్‌సూన్ పై దృష్టి సారించాలి.. ప్రతి జిల్లా కలెక్టరు అరకు కాఫీ పై ఫోకస్ చేయాలన్నారు.. మరోవైపు, మే నెలలో తల్లికి వందనం ఇస్తాం.. త్వరలో విధి విధానాలు వస్తాయని తెలిపారు. 26 జిల్లాల కలెక్టర్ల పెర్ఫామెన్స్ పై సమీక్ష జరుగుతుందన్నారు. స్వర్ణాంధ్ర 2047.. వికసిత్ భారత్ పై ప్రధాని నరేంద్ర మోడీ దృష్టి పెట్టారు.. అందుకు అనుగుణంగా.. 175 నియోజకవర్గాలకు విజన్ డాక్యుమెంట్ లు ఉంటాయన్నారు.. ఎమ్మెల్యే ఆ నియోజకవర్గానికి ఛైర్మన్ గా ఉంటారని తెలిపారు సీఎం చంద్రబాబు.. గత పాలనతో విసిగి మాకు విస్తృత మద్దతు ఇచ్చారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించే పక్రియ చేపట్టాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందాలని అన్నారు. మే నెలలో తల్లికి వందనం పథకం ప్రారంభిస్తాం. రూ.15 వేల చొప్పున.. ఎంత మంది పిల్లలుంటే అంతమందికి ఇస్తాం. పాఠశాలలు తెరిచేలోగా ఈ పథకం కింద ఆర్థిక సాయం అందిస్తాం. అయోమయంలో పడేసిన పోలవరం ప్రాజెక్టును గాడిన పెట్టాం. రాజధాని అమరావతి ప్రాజెక్టును 2027లోగా పూర్తి చేస్తాం. ప్రపంచ బ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సహకారం తీసుకుంటున్నాం. ల్యాండ్ మానిటైజేషన్ ద్వారా ఈ అప్పులు తీర్చేస్తామని అన్నారు. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు చేరాల్సిందే. జీఎస్‌డీపీ, జీవీఏలతో పాటు తలసరి ఆదాయం కూడా గణనీయంగా పెంచాలి. వచ్చే ఏడాదికి 15 శాతం ప్లస్ జీఎస్‌డీపీ సాధించేలా కలెక్టర్లు కృషి చేయాలి. వ్యవసాయం, పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. కార్యక్రమంలో మంత్రులు, సిఎస్, ఇతర ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

26.03.2025 బుధవారం
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక

# బట్టలు విప్పుడు.. కత్తులు దూసుడు

మొదటిపేజీ తరువాయి

విప్పుడు, కత్తులు దూసుడే అన్నట్లుగా సమావేశాల్లో కనిపిస్తోందంటూ కామెంట్స్ చేశారు. అంతేకాకుండా అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, వివేక్ మధ్య జరిగిన సంభాషణ కూడా ఆసక్తికరంగా మారింది. పార్లమెంట్ లో ఆనాడు మాజీ ప్రధాని వాజుపేయి లాంటి వారు మాట్లాడుతుంటే దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూసేవారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి లాంటి నాయకులు సభలో మాట్లాడుతుంటే ప్రజలు టీవీలకు అత్తుకుని పోయేవారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అసెంబ్లీలో కేసీఆర్ ఏం మాట్లాడతారని ఆసక్తి ఉండేదని చెప్పుకొచ్చారు. కానీ.. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో మాత్రం బట్టలు విప్పుడు, కత్తులు దూసుడే కనిపిస్తోందంటూ మాజీ మంత్రి వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ కామెంట్స్ సంచలనంగా మారాయి. ఇక.. అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది. మంగళవారం అసెంబ్లీ లాబీలో మల్లారెడ్డి, ఎమ్మెల్యే వివేక్ ఒకరికొకరు ఎదురుపడ్డారు. 'వివేక్‌ను.. నమస్తే మంత్రి గారు' అంటూ మల్లారెడ్డి పలకరించారు. ఇందుకు థాంక్స్ మల్లన్న అని పలకరించారు వివేక్ వెంకటస్వామి. రాష్ట్రంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్యామిలీ, వివేక్ వెంకటస్వామి ఫ్యామిలీదే హవా నడుస్తోందంటూ మల్లారెడ్డి కామెంట్స్ చేయగా.. బీఆర్ఎస్ హయంలో కేసీఆర్, మల్లారెడ్డిదే హవా నడిచిందని వివేక్ సమాధానం ఇచ్చారు. దీంతో వీరిద్దరి పలుకరింపులు ఆసక్తిగా మారాయి.

**స్పీకర్ ప్రసాద్‌కుమార్ వ్యాఖ్యలు బాధ కలిగించాయి : ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**

స్పీకర్ ప్రసాద్‌కుమార్ వ్యాఖ్యలు తనకు బాధ కలిగించాయని నారాయణఖేడ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. తాను ఏం తప్పు చేశానని, మీకు ఎందుకు అలా వినాలని పించలేదని స్పీకర్‌ను ప్రశ్నించారు. విషయంపైనే మాట్లాడానుతప్ప ఎక్కడా పరిధి దాటలేదన్నారు. అయినా తనను అలా వినబుద్ధికావడం లేదని ఎలా అంటారన్నారు. తనపై వ్యాఖ్యలను స్పీకర్ ఉపసంహరించుకోవాలన్నారు. శాసనసభలో సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ''సభ్యుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌పైనే ఉంటుందని తెలిపారు. నిన్న మీరు చేసిన వ్యాఖ్యలు చాలా బాధాకరమని పేర్కొన్నారు. తాను మాట్లాడుతున్న సందర్భంలో సబ్జెక్టునుంచి ఎక్కడా డీవియేట్ కాలేదు. మహిళలు, శిశు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ సమస్యలపై మాట్లాడుతానని ముందే సమాచారం ఇచ్చానన్నారు. అవకాశం కోసం సాయంత్రం వరకు నిరీక్షించా. రాత్రి 8 గంటలకు మాట్లాడేందుకు తనకు అవకాశం కల్పించారన్నారు. రెండు నిమిషాల్లో పూర్తిచేయాలన్నారు. తాను మాట్లాడుతుండగా.. నాకే వినబుద్ధి అవడలేదని, మీరంతా ఎలా వింటున్నారో అని మీరు అనడం నాకు చాలా బాధకలిగించింది. ఒక మహిళగా, సీనియర్ సభ్యురాలినైనా తాను ఎక్కడా అన్‌పార్లమెంటరీ మాట్లాడలేదని.. ఎందుకంటే సభలో ముఖ్యమంత్రి, మంత్రులు, సభ్యులు అంతా మాట్లాడినప్పటికీ.. జీరో అవర్‌లో ఒకటే సబ్జెక్ట్ మాట్లాడాలని, అసభ్య పదజాలం మనం ఉపయోగించకూడదని కొత్తగా వచ్చిన మా సభ్యులకు చెబుతానని తెలిపారు. ఒకరికి చెప్పగలిగిన స్థాయిలో ఉన్న తనను మీరు మాట్లాడిన మాటలు చాలా బాధ కలిగించాయని ఆవేదన వ్యక్తంచేశారు. సబ్జెక్టును మించి ఒక విషయం కూడా బయటకు జరుగలేదు. అలాంటి సమయంలో మీరు మాట్లాడిన మాటలు నాకు బాధ కలించాయి. సభలో నిరసనల మధ్య తనకు సరిగా వినపడలేదని, వాకౌట్ చేసి బయటకు వెళ్లిన తర్వాత మా సభ్యులు చెప్పారు. తాను తప్పేంమాట్లాడానో చెప్పండి. నా నియోజకవర్గానికి సంబంధించిన సమస్యల గురించి మాట్లాడానే తప్ప మరో విషయం కాదు. మీ వ్యాఖ్యలు మంచిగనిపిస్తే రికార్డుల్లో కొనసాగించండి. లేదంటే ఉపసంహరించుకోవాలి. సభాపతిగా మా హక్కులు కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌ది. అధికార పక్షానికి నచ్చకపోతే బాగాలేదని చెప్పాలి. గతంలో కూడా మహిళలను ఉద్దేశించి ముఖ్యమంత్రి అభ్యంతరకరంగా మాట్లాడారని, అయినప్పటికీ నిలుచుని మానంగా నిరసన తెలిపాం. ఇలాంటివి మరోసారి జరగకూడదని, సభా సంప్రదాయాలకు మంచిదికాదు' అని స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు లక్ష్మారెడ్డి సూచించారు. కాగా, స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. మహిళలంటే తనకు ఎనేలని గౌరవం ఉందన్నారు. తనకు 8 మంది సోదరీమణులు ఉన్నారని, మహిళలను గౌరవిస్తానని చెప్పారు. 'మిమ్మల్ని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేయలేదు. తాను ఈ సీటు మీద ఉండి తమను అన్నానని అనుకోవడం చాలా పొరపాటు. మీరు మాట్లాడేటప్పుడు ఇరువైపులా నుంచీ రన్నింగ్ కామెంట్ వస్తున్నదన్నారు. దీంతో వారు మాట్లాడేది నాకే వినబుద్ధి అవుతలేదని తెలిపారు. మీకు వినబడుతున్నదా అని అన్నాను. మిమ్మల్ని ఉద్దేశించి అలా అనలేదు. మీ మనసు కష్టపడితే ఆ వ్యాఖ్యలను విత్‌డ్రా చేసుకుంటున్నాను.' అని చెప్పారు.

**ఓయూ ఆంక్షలపై చర్చించండి.. బీఆర్ఎస్ వాయిదా తీర్మానం**

ఉస్మానియా యూనివర్సిటీలో ఆంక్షలపై అసెంబ్లీలో చర్చించాలంటూ బీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. విద్యార్థుల ప్రజాస్వామిక హక్కులను హరించే విధంగా ర్యాలీలు, ధర్నాలు, నిరసనలపై నిషేధం విధించడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలిపింది. దీనిపై శాసనసభలో చర్చించాలని ప్రతిపాదించింది. ఈమేరకు అసెంబ్లీ కార్యదర్శికి వాయిదా తీర్మానం అందించింది. ఎన్నో ఉద్యమాలకు వేదికైన ఉస్మానియా యూనివర్సిటీపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. పోరాటాలకు ఊపిరిలూదిన విద్యార్థిలోకంపై కక్షగట్టింది. ఏకంగా ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ ఆవరణలో ఆందోళనలపై ఈ నెల 15న నిషేధం విధించింది. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారులపై ఆనాటి పాలకులు ఊరూరా ఉక్కుపాదం మోపుతున్న తరుణంలోనూ ఓయూ విద్యార్థి ఉద్యమంపై ఎలాంటి నిషేధాజ్ఞలు విధించలేదు. కానీ, నేడు 'ప్రతికూల ప్రభావం' అంటూ సాకుగా చూపి రేవంత్ సర్కారు అణచివేత చర్యలకు దిగింది. వర్సిటీలో అన్నిరకాల ధర్నాలు, నిరసన ప్రదర్శనలపై నిషేధం విధిస్తూ శనివారం ఓయూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల తర్వాత ఉస్మానియాపై ఇలాంటి నిషేధాజ్ఞలు విధించడం విపరిణామమే. వర్సిటీ అధికారుల ఈ నిర్ణయంపై విద్యార్థి సంఘాల నేతలు, విద్యావేత్తలు మండిపడుతున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ, దాని విభాగాలు, కళాశాలలు, కేంద్రాలు, పరిపాలనా భవనాల్లో ఆందోళనలు, ధర్నాలు, ప్రదర్శనలు నిషేధిస్తూ వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి ఈ సర్క్యులర్ జారీ చేశారు. నిరసనలు యూనివర్సిటీ పనితీరుపై ప్రతికూల ప్రభావం చూపడంతోపాటు పరిపాలన, విద్యా పురోగతిని జాప్యంచేసే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో భద్రతా సమస్యలు సైతం తలెత్తాయని తెలిపారు. వర్సిటీ భవనాల్లోకి అనధికారికంగా ప్రవేశించడం, ధర్నాలు, ఆందోళనలు, ప్రదర్శనలు నిర్వహించకుండా నిరోధించడం, వర్సిటీ ఉద్యోగులు, అధికారులపై అభ్యంతరకరమైన భాషను వినియోగిస్తూ దూషించడాన్ని సంపూర్ణంగా నిషేధించినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన విద్యార్థులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూనివర్సిటీ విద్యార్థులకు ఏదైనా ఫిర్యాదులు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించడం ద్వారా పరిష్కరించుకోవచ్చని సూచించారు.



# అసెంబ్లీకి ముట్టడికి యత్నించిన న్యాయవాదులు

**అడ్డుకున్న పోలీసులు**

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

తెలంగాణ అసెంబ్లీ దగ్గర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. నిన్న న్యాయవాది హత్య ఘటనపై నిరసనగా అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు. అడ్వేకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వైపు దూసుకువెళుతున్న న్యాయవాదులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, న్యాయవాదుల మధ్య తోపులాట జరిగింది. గన్‌పార్క్ వద్ద న్యాయవాదులను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసలు తెలిపారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకుని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. గన్‌పార్క వద్ద నిరసన తెలియజేయడానికి వచ్చిన సమయంలో న్యాయవాదులు.. పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎర్రబాపు ఇజ్రాయెల్ అనే న్యాయవాదిని ప్రత్యర్థి కక్షిదారు హత్య చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు హైకోర్టు బార్ అసోసియేషన్ పేర్కొంది. ఇందుకు నిరసనగా మంగళవారం హైకోర్టులో విధులు బహిష్కరిస్తున్నట్లు పేర్కొంది. అయితే హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ యథావిధిగా కొనసాగుతుందని పేర్కొంది.

# భారత్‌పై మరోసారి నోరు పారేసుకున్న కెనడా

**సార్వత్రిక ఎన్నికల్లో భారత్ జోక్యం చేసుకునే అవకాశం ఉందని ఆరోపణ**

న్యూ ఢిల్లీ, ప్రభాతసూర్యుడు:



భారత్‌పై కెనడా మరోసారి నోరు పారేసుకుంది. ఆ దేశంలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భారత్ జోక్యం చేసుకునే అవకాశం ఉందని ఆ దేశ స్పై ఏజెన్సీ ఆరోపించింది. భారత్‌తోపాటు చైనా, రష్యా, పాకిస్థాన్ దేశాలు కూడా ఆ ప్రయత్నం చేయొచ్చన్న అనుమానాలు వ్యక్తం చేసింది. కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ డిప్యూటీ డైరెక్టర్ వానెస్సా లాయిడ్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.'త్వరలో మా దేశంలో జరగబోయే ప్రజాస్వామ్య ప్రక్రియలో జోక్యం చేసుకునేందుకు పీఆర్‌సీ (పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా) ఏఐ ఆధారిత సాధనాలను ఉపయోగించే అవకాశం ఉందని మాకు సమాచారం ఉంది. ఈ ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకునే ఉద్దేశం, సామర్థ్యం భారత ప్రభుత్వానికి కూడా ఉందని మేం భావిస్తున్నాం. రష్యా, పాకిస్థాన్ దేశాల కూడా ఆ ప్రయత్నాలు చేయొచ్చు' అని లాయిడ్ ఆరోపించారు.కాగా.. గతంలో కెనడా ఇలాంటి ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. 2019, 2021లో జరిగిన ఎన్నికల్లో భారత్, పాకిస్థాన్ దేశాలు జోక్యం చేసుకున్నట్లు కెనడా సెక్యూటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ ఆరోపణ చేసింది. ఈ ఆరోపణలపై ఆ దేశం దర్యాప్తునకు ఆదేశించింది. ఈ దర్యాప్తులో భారత్ జోక్యం చేసుకోలేదని తేలింది. కెనడా ఎన్నికల్లో భారత్ జోక్యం చేసుకోలేదని, ప్రధాని జస్టిస్ ట్రూడో విజయంలో ఆ దేశ పాత్ర ఏమీ లేదని కెనడా విచారణాధికారులు వెల్లడిరచారు.2021లో జరిగిన జాతీయ ఎన్నికల్లో భారత్ జోక్యం చేసుకోలేదని గుర్తించామని కెనడా సీనియర్ అధికారుల బృందం పేర్కొన్నది. అయితే గత రెండు ఎన్నికల్లో చైనా జోక్యం చేసుకున్నట్లు గుర్తించామని కెనడా ఇంటెలిజెన్స్ ఏజెన్సీ తెలిపింది. మరోవైపు కెనడా ఎన్నికల్లో జోక్యం చేసుకున్నట్లు గతంలో వచ్చిన ఆరోపణలను ఇండియా అప్పట్లోనే కొట్టిపారేసింది. ఇతర ప్రజాస్వామ్య దేశాల వ్యవహారంలో జోక్యం చేసుకోబోమని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఇప్పుడు మరోసారి భారత్‌పై ఒట్టావా అలాంటి ఆరోపణలే చేయడం గమనార్హం.

# మల్రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి



**కాంగ్రెస్ సీనియర్ నాయకులు కంచర్ల సత్యనారాయణ రెడ్డి**

అబ్దుల్లాపూర్ మెట్, ప్రభాత సూర్యుడు

మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో రంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో వెనుక బడిందని, హైదరాబాద్ నగరం నుండి కాంగ్రెస్ పార్టీ బీ ఫామ్ పై అత్యధిక మెజారిటీ సాధించి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవిని కేటాయిస్తే రంగారెడ్డి జిల్లా అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని కంచర్ల సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.



# మున్సిపల్ కార్మికులకు ఒంటిపూట పని కల్పించాలి

**సిఐటియు జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ**

అబ్దుల్లాపూర్ మెట్, ప్రభాత సూర్యుడు:

ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ కార్మికులకు ఒంటి పూట పని దినాలను కల్పించాలని సిఐటియు జిల్లా నాయకులు ఏర్పుల నరసింహ డిమాండ్ చేశారు. ఈ మేరకు పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుండి ఉదయం 5 గంటల నుండి 10 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పనిచేస్తున్నారని, తద్వారా కార్మికుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కార్మికులు ఎలాగైనా 8 గంటల పని చేయాల్సి ఉంటుంది కాబట్టి, ఉదయం 5 నుండి మధ్యాహ్నం ఒకటి వరకు పని సమయాన్ని కల్పించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ ఏప్రిల్ ఒకటవ తేదీ నుండి ఒకపూట పనిని కల్పిస్తామని, అత్యవసర సమయాల్లో విధులకు హాజరు కావాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియ నాయకులు మహేశ్ లింగ స్వామి, జవాన్లు మైసయ్య, నరసింహ, మహిపాల్, జంగయ్య, లింగస్వామి తరుణ్ సిబ్బంది పోచమ్మ ,లక్ష్మమ్మ, పోచయ్య రవి, పద్మమ్మ పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికీ తన అభిప్రాయాలను వెల్లడిరచే స్వేచ్ఛ ఇచ్చింది

**కానీ దానికి ఒక పరిమితి ఉంటుంది.. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే**

ముంబయ్, ప్రభాతసూర్యుడు:

మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే పై స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఆదివారం జరిగిన కామెడీ షోలో కమ్రా మాట్లాడుతూ.. థాణే నుంచి వచ్చిన ఓ నాయకుడు.. బీజేపీతో చేతులు కలిపి శివసేనను చీల్చేశాడని, అతడు దేశద్రోహి అని వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు మహా రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై ఏక్‌నాథ్ షిండే తొలిసారి స్పందించారు. కమెడియన్ వేసిన సెటైర్ తనకు అర్థమైందని, అయితే దేనికైనా పరిమితి ఉండాలని వ్యాఖ్యానించారు.బీబీసీ మరాఠీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో షిండే మాట్లాడుతూ.. 'ప్రతీ వ్యక్తి ఒక నిర్దిష్ట స్థాయిని కొనసాగించాలి. లేదంటే చర్య ప్రతిచర్యకు కారణమవుతుంది. భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికీ తన అభిప్రాయాలను వెల్లడిరచే స్వేచ్ఛ (ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్) ఇచ్చింది. కానీ దానికి ఒక పరిమితి ఉంటుంది. నాపై ఇలాంటి సెటైర్లు వేయడానికి కమ్రా సుపారి తీసుకున్నట్లు ఉంది' అని షిండే వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ ముఖ్యమని.. కానీ వేరే వారి తరఫున ఇతరుల గురించి ఇలా తప్పుగా మాట్లాడటం సరికాదన్నారు.

# ఎంఫార్మసీ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులు

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఫార్మసీ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఫార్మసీ (పీసీఐ) మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షల ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను సంబంధిత కళాశాలల నుంచి మూడు వారాల తర్వాత పొందవచ్చని చెప్పారు.ఈ రివాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 29వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ. 200 అపరాధ రుసుముతో వచ్చే నెల 2వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. పరీక్ష జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈనెల 29వ తేదీ వరకు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్లో చూసుకోవచ్చని సూచించారు.

# పేదరిక నిర్మూలనకు కృషి జరగాలి

**ఐక్యరాజ్యసమితి సూచనలు శిరోధార్యం కావాలి**

న్యూ ఢిల్లీ, ప్రభాతసూర్యుడు:

మనిషి ఎదుగడానికి అభివృద్ధి మార్గాలు తెరిచి పెట్టడమే పేదరిక నిర్మూలన పథకాల లక్ష్యం కావాలని ఐక్యరాజ్య సమితి ఘోషిస్తున్నది. ఈ భావనతోనే అభివృద్ధి వ్యూహాలకు రూపకల్పన చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర పాలకులకు ప్రచారార్భాటమే తప్ప పేదరిక నిర్మూలన పట్ల చిత్తశుద్ధి ప్రకటించలేదు. అందుకే ప్రజలకు దానిపై ఆసక్తి కూడా క్రమంగా తగ్గుతూ వస్తోంది. బడ్జెట్ అంటే సంవత్సరానికొక్కమారు ప్రభుత్వాలు చట్టసభల్లో ప్రవేశపెట్టే తద్దినంగా ప్రజలు భావించే స్థితి వచ్చిందంటే దానికి కారణం పాలకులు వాటిని వాస్తవ పరిస్థితులకు దూరంచేసి అంకెల గారడీగా మార్చడమే. పేదల సంక్షేమానికి పెద్దపీట వేయడం, వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు జవజీవాలు సమకూర్చడం, కులవృత్తులకు ఆలంబన, గ్రామీణ సమాజాన్ని అభివృద్ధి కాముకమైనదిగా చూడటం మొదలైనవన్నీ ఆర్థిక ప్రగతికి దోహద పడతాయి. పదేళ్లపాటు నిరాఘాటంగా పాలన చేసిన కాంగ్రెస్ దేశాన్ని, రాష్ట్రాలను సర్వనాశనం చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దిగజారింది. కులవృత్తులకు ప్రాధాన్యం లేకుండా పోయింది. చిన్ననీటి పారుదల రంగం వట్టి పోయింది. ప్రాజెక్టులు, మేఘమథనం పేరుతో ఉమ్మడి ఎపిని దోచుకుతిన్నారు. అయితే ఇలాంటి వారే ఇప్పుడు గగ్గోలు పెడుతన్నారు. గతంలో బడ్జెట్ లో కేటాయింపులు ఘనంగా చూపించడం ఖర్చుల్లో కోతలు పెట్టడం ప్రభుత్వాల ఘన కార్యాలుగా చెప్పుకున్నారు. బడ్జెట్ లో తాయిలాలు ప్రకటించడం, భారాలు తరువాత వేయడం కూడా మరో ఎత్తుగడ వేయడం కాంగ్రెస్ హయాంలో జరిగిందని చెప్పడానికి అనుమానాలు అక్కర్లేదు. వార్షిక బడ్జెట్‌లో ఇలాంటి విన్యాసాలన్నిటినీ గతంలో ప్రదర్శించారు. బడ్జెట్ అంకెలకూ వాస్తవ ఖర్చులకూ సంబంధం లేకుండా ప్రభుత్వ వ్యవహారాలు నడిచాయి. సామాజికాభివృద్ధిని ఆర్థిక కోణంలోనే చూడలేము. పారిశ్రామికాభివృద్ధి ఒక్కటే కొలమానం కాదు. సమాజ సంపూర్ణ వికాసమే అసలైన అభివృద్ధి అని గుర్తిస్తేనే ముందుకు సాగుతాం. గ్రామీణ శ్రామిక సమాజ శక్తియుక్తులను సంపూర్ణంగా వినియోగంలోకి తేవడానికి బృహత్ ప్రయత్నం సాగడం ముఖ్యం. అభివృద్ధి ముసుగు తొడిగిన విదేశీ ఆర్థికవేత్తల సలహాలు, ఆధునికత పేర అడుక్కు తెచ్చుకున్న ఆర్థిక నమూనాలు కాదు మనకు కావలసింది. మన సమస్యలకు మన దేశీ య విధానాలలోనే పరిష్కారం సాధించాలన్న దృక్పథంతో ముందుకు సాగుతున్న తీరు ముదావహం. రైతులు, గొర్రెల పెంపకం దారులు, చేపలు పట్టేవారు, కంసాలి, కమ్మరి, వడ్రంగి వంటి విశ్వకర్మవర్గీయులు, నేతపనివారు ఇట్లా సమస్త వృత్తుల సమాహారమే గ్రామీణ సమాజం. వీరందరికి కులవృత్తులలో తరతరాలుగా పెంపొందించుకున్న అపారమైన నైపుణ్యం ఉంటుంది. ఉన్నత విద్యావంతులు కూడా వృత్తి నైపుణ్యంలో వీరికి సరితూగ లేరు. గ్రామీణ సమాజంలో అపారంగా ఉన్న మానవ వనరులను, వృత్తి నైపుణ్యాన్ని తగురీతిలో ఉపయోగంలోకి తేవడమే లక్ష్యమని గమనిస్తే తెలిసిపోతుంది. ఓ రకంగా గతంలో కన్నా మేలైన కార్యక్రమాలు సాగుతున్నాయి. ఇదంతా అభివృద్ధి నిర్మాణంలో భాగంగా సాగుతున్నదని గుర్తించాలి.

## ఎడిటోరియల్




# పదేళ్లలో ఇండియా జీడీపీ డబుల్

భారత ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలపడుతోంది. గతంతో పోలిస్తే ఆర్థిక వృద్ధి గాడిలో పడిరది. కాస్త మందగమనం ఉన్నప్పటికీ.. అనేక విషయాల్లో భారత ఆర్థిక వ్యవస్థ ముందంజలోనే ఉంది. ఈ క్రమంలో ఈజ25లో భారతదేశ జీడీపీ వృద్ధి గత 10 సంవత్సరాలలో రెట్టింపు అయింది. 2015లో 2.1 ట్రిలియన్ డాలర్లుగా ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 4.3 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతుందని అంచనా వేయడం జరిగింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన డేటాలో ఈ సమాచారం ఇచ్చారు. ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందడం వల్ల, భారతదేశ జీడీపీ 2025లో జపాన్, 2027లో జర్మనీ కంటే ముందు వరుసలో నిలవనుంది. ఐఎంఎఫ్ డేటా ప్రకారం భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోంది. ఇది విధాన సంస్కరణలు, బలమైన ఆర్థిక వృద్ధి కారణంగా పేర్కొంది. 10 సంవత్సరాలలో భారతదేశం తన స్థూల దేశీయోత్పత్తిని రెట్టింపు చేసి 105 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఐఎంఎఫ్ డేటా తెలిపింది. 2015లో 2.1 ట్రిలియన్ డాటర్ల నుండి 2025లో 4.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. గతంలో పోల్చితే, అదే కాలంలో అమెరికా 66 శాతం, చైనా జీడీపీ 44 శాతం పెరిగాయి. దీంతో, భారతదేశం ఇప్పుడు యునైటెడ్ స్టేట్స్ (30.3 ట్రిలియన్ డాలర్లు), చైనా (19.5 ట్రిలియన్ డాలర్లు), జర్మనీ (4.9 ట్రిలియన్ డాలర్లు), జపాన్ (4.4 ట్రిలియన్ డాలర్లు) తర్వాత ప్రపంచంలో పరంగా ఐదవ అతిపెద్ద దేశంగా భారత్ నిలిచింది. ఐఎంఎఫ్ డేటా ప్రకారం, గత దశాబ్దంలో జపాన్ జీడీపీ సున్నాగా పెరగడంతో, భారతదేశం త్వరలో జపాన్‌ను అధిగమించనుంది. గత దశాబ్దంలో యునైటెడ్ కింగ్‌డమ్ జీడీపీ 28 శాతం వృద్ధి చెందగా, ఫ్రాన్స్ జీడీపీలో 38 శాతం వృద్ధిని సాధించింది. 2015లో 2.4 ట్రిలియన్ డాలర్ల నుండి 2025 నాటికి 3.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. 50 శాతం కంటే ఎక్కువ జీడీపీ వృద్ధిని సాధించిన ఇతర అగ్ర ఆర్థిక వ్యవస్థలు రష్యా (57 శాతం), ఆస్ట్రేలియా (58 శాతం), స్పెయిన్ (50 శాతం)గా ఉన్నాయి. భారతదేశ జీడీపీ వృద్ధిని అపూర్వమైన రేటుతో చూపిస్తున్న డేటాను బిజెపి మంత్రి అమిత్ మాల్వియా తన అధికారిక చీ పోస్ట్ ద్వారా పంచుకున్నారు.ఈ వృద్ధి వేగం భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక సూపర్ పవర్‌గా నిలబెట్టింది. 2025 నాటికి జపాన్‌ను, 2027 నాటికి జర్మనీని అధిగమిస్తుందని బీజేపీ నాయకుడు అమిత్ మాల్వియా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో షేర్ చేసిన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ అసాధారణ విజయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి, ఆయన ప్రభుత్వ అవిశ్రాంత కృషికి నిదర్శనమని మాల్వియా పేర్కొన్నారు. చురుకైన ఆర్థిక విధానాలు, సాహసోపేతమైన నిర్మాణాత్మక సంస్కరణలు, వ్యాపారాన్ని సులభతరం చేయడంపై అవిశ్రాంత దృష్టి ద్వారా, మోదీ ప్రభుత్వం భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మార్చింది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మునుపటి ఏ ప్రభుత్వం సాధించని విజయం ఇది అని అమిత్ మాలవ్య అన్నారు. మార్చి నెల ప్రారంభంలో, భారతదేశం వివేకవంతమైన విధానాలను ప్రశంసిస్తూ, ఐఎంఎఫ్ కార్యనిర్వాహక బోర్డు, దేశం బలమైన ఆర్థిక పనితీరు 2047 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మారడానికి కీలకమైన సంస్కరణలను స్వీకరించడంలో సహాయపడుతుందని పేర్కొంది. అధిక`నాణ్యత ఉద్యోగాలను సృష్టించడానికి, దేశంలో పెట్టుబడులను ఆకర్షించడానికి నిర్మాణాత్మక సంస్కరణలు చాలా కీలకమని ఐఎంఎఫ్ కార్యనిర్వాహక బోర్డు పేర్కొంది. దేశ జీడీపీలో ప్రైవేట్ వినియోగం వాటా పెరిగినందున దేశ ఆర్థిక వృద్ధి మరింత సమతుల్యంగా మారుతోందని ఇటీవల విడుదలైన క్రిసిల్ నివేదిక వెల్లడిరచింది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో ముందస్తు అంచనాలో 10 బేసిస్ పాయింట్లు స్వల్పంగా సవరించి 6.5 శాతానికి చేర్చడం జరిగింది. దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన వాస్తవ వృద్ధి కరోనా మహమ్మారికి ముందు దశాబ్దంలో వచ్చిన సగటు 6.6 శాతానికి చేరువైంది. సవరించిన వృద్ధి గణాంకాలపై క్రిసిల్ చీఫ్ ఎకనామిస్ట్ ధర్మకీర్తి జోషి మాట్లాడుతూ.. గత ఏడాది వృద్ధిలో 100 బేసిస్ పాయింట్లు పెంచి 9.2 శాతానికి సవరించిన తర్వాత ఈ పెరుగుదల సాధ్యమైందని అన్నారు. సాధారణ రుతుపవనాలు, తక్కువ ఆహార ద్రవ్యోల్బణం, ప్రస్తుత ద్రవ్య చక్రంలో 75`100 బేసిస్ పాయింట్ల రేటు కోతలు వంటి అంశాల కారణంగా వచ్చే ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి సాధించే అవకాశం ఉందని అంచనా వేశారు.దేశంలో ప్రైవేట్ వినియోగం నానాటికీ పెరుగుతుంది. ఇది ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ, గృహ పెట్టుబడులు రెండూ వేగంగా అభివృద్ధి చెందాయి. అయితే భారత్‌లో కార్పొరేట్ పెట్టుబడులు ఇంకా ఆశించినంతగా పుంజుకోలేదు. కొనసాగుతున్న సుంకాల యుద్ధాలు, చైనా డంపింగ్ భయం కారణంగా కార్పొరేట్ రంగం పెట్టుబడులపై అంతగా ఆసక్తి చూపడం లేదు. టారిఫ్‌ల వల్ల వచ్చే నష్టాల సంక్లిష్టత ఇప్పటికే ప్రారంభమైంది. రాబోయే నెలల్లోనూ ఇది కొనసాగే అవకాశం ఉంది. దీంతో మా అంచనాలకు ప్రతికూలతలు సృష్టిస్తుందని జోషి అన్నారు.

# పట్రోల్, డీజిల్‌లను జిఎస్టీ పరిధిలోకి తేవాలి

- ఎక్సైజ్ సుంకాలు తగ్గించుకోవాల్సిందే
- పన్నులపై ప్రభుత్వాలు సమీక్షించుకోవాలి




పన్నుల వ్యవస్థలో సహేతుకమైన మార్పులు చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణ జనాన్ని దోచుకోడం మానుకోకుంటే సమాజంలో అస్థిరతకు కారణం కాగలదు. పెట్రోల్, డీజెల్, వంటగ్యాస్‌పై పన్ను అక్కడికక్కడే చేతికి వచ్చి ఖజానాలను నింపుతాయి కాబట్టి వాటిని తగ్గించుకోడానికి పాలకులు వెనకాడుతున్నారు. అనుత్పాదక రంగాలకు అతిగా ఖర్చు పెట్టడం మానుకోవాలి. ఓట్లను రాబట్టే పథకాలను పక్కన పెట్టాలి. వస్తు, సేవల పన్ను నుంచి పెట్రోల్, డీజెల్‌ను మినహాయించడంలో ఆంతర్యం వాటి మీద తాము ఎప్పుడుబడితే అప్పుడు పన్నులను విధించి రాబడి పెంచుకోవాలన్న దురుద్దేశ్యం తప్ప మరోటి కానరాదు. ఇంధన ధరలను అదుపు చేయడంతో పాటు, సామాన్యులకు కూడా ధరలు అందుకునేలా ఉండాలి. పెట్రోట్, డీజెల్‌పై కేంద్రం వసూలు చేస్తున్న ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించుకోడం సరైన నిర్ణయంగా గుర్తించాలి. అదేపనిగా పన్నుల రూపంలో ప్రజలను దోచుకోవడం తగదని గుర్తించాలి. అసలే ఆర్థిక సంక్షోభంలో ఉన్న ప్రజలపై భారాలు మోపడం సరికాదని పాలకులు గమనించాలి. పెట్రోలులపై ఎక్సైజ్ సుంకాన్ని కేంద్రం తగ్గించుకుంటేనే ఆ మేరకు వీటి ధరలు తగ్గి ప్రజలకు కొంతమేర ఉపశమనం కలుగుతుంది. కేంద్ర ప్రభుత్వం విధించే స్పెషల్ సుంకాలలో రాష్ట్రాలకు వాటా వుండదు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం తన ఆదాయానికి ఈ స్పెషల్ సుంకాల విధింపుపై ఆధారపడడం ఎక్కువైంది. ఇలాంటి సుంకాలతో భారం మోపే బదులు పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవడం మంచిది. కానీ తాజాగా ఎంపిల జీతభత్యాలను, పెన్షన్లు పెంచుకున్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. పెట్రోల్ చిల్లర ధరలో 54 శాతం కేంద్ర, రాష్ట్రాలు విధించే పన్నుల కిందే పోతుంది. అలాగే డీజెల్ ధరలో 49 శాతం ఈ పన్నులే వుంటాయి. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్‌పై ప్రతి లీటర్ వద్ద రూ. 32.9 మేరకు ఎక్సైజ్ సుంకాన్ని వసూలు చేస్తున్నది. అలాగే డీజెల్ మీద రూ. 31.8 తీసుకుం టున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే అమ్మకపు పన్ను లేదా విలువ ఆధారిత పన్నులు ఇందుకు అదనంగా వుంటాయి. జిఎస్టీ పేరుతో ఇప్పటికే వాయింపులు ప్రజలు తట్టుకోలేక పోతున్నారు. నేలవిడిచి సాము చేసే పద్దతిని విడనాడాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్, డీజెల్‌పై తాము వసూలు చేసే పన్నులను గణనీయంగా తగ్గించుకోగలిగితే ప్రజలపై భారం తగ్గి వాటిని సునాయాసంగా కొనుగోలు చేయగలుగుతారు. దేశంలో వినియోగిస్తున్న చమురులో 85 శాతం దిగుమతి చేసుకుంటున్నదే. దేశీయంగా చమురు ఉత్పత్తిని పెంచే ప్రయత్నాలేవీ ఫలించలేదు. ప్రభుత్వరంగ సంస్థ అయిన ఓఎన్‌జిసి కష్టపడి శోధించిన చమురు, గ్యాస్ నిక్షేపాలను పూర్తి స్థాయిలో వెలికి తీయకుండానే ఈ రంగంలో ప్రైవేటుకు అవకాశం కల్పించారు. దానితో ప్రైవేటు కంపెనీలకు మేలు చేసిన వారు అవుతున్నారు. ఈ లెక్కన త్వరలోనే దేశంలో పెట్రోల్, డీజెల్ ధరలు కనీసంగా రూ.115 లకు చేరే ప్రమాదమున్నది. ప్రభుత్వాలు తమ దోపిడీ విధానాలను పక్కన పెట్టి ప్రజలను పన్నుల భారం నుంచి తప్పించాలి. దుబారా తగ్గించుకోవడం చేయాలి.

# 80 కోట్లకు చేరిన కోకాపేట విలువ




హైదరాబాద్ నేలకు విలువ.. కుంచములతో బంగారం కొలువ' అంటారు తెలంగాణ పెద్దలు. ఇది అక్షరాల నిజం అవుతోంది. భాగ్యనగరంలోని కొన్ని ప్రాంతాల్లో భూముల విలువ బంగారం కంటే ఎక్కువగా ఉంది. ముఖ్యంగా వెస్టర్న్ హైదరాబాద్‌లో భూముల ధరలు ఆకాశాన్నంటాయి.హైదరాబాద్ అభివృద్ధి శరవేగంగా జరుగుతోంది. అందుకు చాలా కారణాలు ఉన్నాయి. ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు, పెట్టుబడులు, కంపెనీల స్థాపనల కారణంగా భాగ్యనగరం ప్రపంచపటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఇక్కడి పాలకులు కూడా మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నాయి. ఫలితంగా మన భాగ్యనగరం భూములు బంగారం అయ్యాయి.ప్రస్తుతం హైదరాబాద్ అంతర్జాతీయ నగరాలతో పోటీపడుతోంది. ఈ క్రమంలో శివారు ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఔటర్ రింగ్ రోడ్డును ఆనుకోని ఉన్న కోకాపేట, గచ్చిబౌలి, రాయదుర్గం, నానక్ రాంగూడ, నార్సింగి ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. అక్కడ పరిస్థితులు చూస్తే.. మనం హైదరాబాద్‌లోనే ఉన్నామా.. లేక దేశం దాటి వచ్చామా అనే అనుభూతి కలగుతుందివెస్టర్న్ హైదరాబాద్‌లోని చాలా ప్రాంతాలు ఉపాధికి కేంద్ర బిందువుగా మారాయి. ఆకాశాన్ని తాకే భవనాలు, ప్రముఖ కంపెనీలతో ఈ ప్రాంతాల రూపురేఖలే మారిపోయాయి. వ్యాపారులు, విదేశీ కంపెనీలు కూడా హైదరాబాద్ శివారు ప్రాంతాల వైపే మొగ్గు చూపుతున్నాయి. ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత శివారు ప్రాంతాల్లో ఊహించని రీతిలో భూముల ధరలు పెరిగాయికోకాపేటలో భూముల ధరలు పెరగడానికి అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా ఈ ప్రాంతం హైదరాబాద్ నగరంలో ఒక ప్రధానమైన వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది. ఇక్కడ ఐటీ కంపెనీలు, మల్టీ నేషనల్ కంపెనీలు, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు వేగంగా పెరుగుతున్నాయి. దీనితో పాటు కోకాపేటకు మంచి రోడ్డు మార్గాలు ఉండటం కూడా ఇక్కడి భూముల ధరలు పెరగడానికి ఒక ముఖ్య కారణంగా చెబుతారు.కోకాపేట ప్రాంతం హైదరాబాద్ ఐటీ హబ్‌గా రూపాంతరం చెందుతోంది. ఇక్కడ అనేక రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు ఉన్నాయి. ప్రభుత్వం కూడా కోకాపేట అభివృద్ధికి కృషి చేస్తోంది. దీనివల్ల మౌలిక సదుపాయాలు మెరుగుపడుతున్నాయి. దీంతో ఇతర రాష్ట్రాల వ్యాపారులు, సంపన్నులు, కంపెనీల నిర్వాహకులు ఇక్కడ భూములు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఒక్క ఎకరం ధర రూ.80 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు ఉందిఇక హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు.. భూముల ధరలపై ప్రభావం చూపుతోంది. రీజినల్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో భూముల ధరలు బాగా పెరుగుతున్నాయి. ప్రధానంగా ఇంటర్చేంజ్‌ల దగ్గర భూములకు ఎక్కువ డిమాండ్ ఉంది. కమర్షియల్ ల్యాండ్, రెసిడెన్షియల్ ప్లాట్, విల్లా.. ఇలా విభజించి భూములను అమ్ముతున్నారు. గతంలో పోలిస్తే.. ఎకరానికి కోటి రూపాయల నుంచి రూ.2 కోట్ల వరకు ధరలు పెరిగాయని రియల్ ఎస్టేట్ వ్యాపారులు చెబుతున్నారు.

## సకల జీవరాశుల సంక్షేమం

ప్రతి రోజూ తనకు సంబంధం లేని మనిషి క్షేమం కోరి హృదయపూర్వక ప్రార్థన చేసే వ్యక్తికి అదే ఆరోగ్యం, ఆనందం! వాటి కోసం అతడు ఎక్కడికీ వెళ్లనక్కరలేదు. అలా ప్రార్థన చేస్తున్నప్పుడే, శరీరంలో మార్పులు కలుగుతాయి. మనసులో చక్కటి భావ ప్రకంపనలు ఏర్పడి, ధ్యానంగా మారి, రోగాల్ని దూరం చేస్తాయి. ఇది యోగుల బోధ.సర్వుల హితం కోరడంలో ప్రేమ ఇమిడి ఉంటుంది. ఎవరి కోసం వారే ఉంటే, ఆ జీవితం నిష్ఫలం. దానికి ప్రాముఖ్యం, అర్థం ఉండవు. మనిషి జీవితం ఏ క్షణం నుంచి ఇంకొకరి కోసం సాగుతుందో, ఆ క్షణం నుంచే సేవాభావం వెలుగొందుతుంది. సేవ కేవలం హృదయానికి సంబంధించినదై ఉండాలి. దాన్ని ఆలోచనలు, మాటలు అనుసరించాలి. ఆలోచనను హృదయం ఎప్పుడూ మంచి దారిలోనే నడిపిస్తుంది. హృదయం ఒక దిక్సూచి. ప్రేమకు అది కేంద్రస్థానం. సేవ, ప్రేమల్ని మనిషి కళలుగా నేర్చుకోవాలి. అదే సమగ్ర జీవిత కళ. అహంకారాన్ని విడనాడాలి. ఉపనిషత్తులకు ప్రాధాన్యాల పట్టిక ఉంది. అందులో అన్నింటికన్నా ముందు ఉండేది మానవత్వమే.సకల జీవరాశులూ చల్లగా ఉండాలన్న భావన పెరిగేకొద్దీ, మనిషి అసలైన ఆనందానికి అర్థం తెలుసుకుంటాడు. అటువంటి నామస్మరణ ఉన్న చోట, మంచి వెల్లివిరుస్తుంది. అప్పుడే రుషులు సంతోషిస్తారని, దేవతలు దీవిస్తారని ఉపనిషత్ వాక్యం!

# జాతీయ జలవిధానంపై స్పష్టత రావాలి

**నదుల అనుసంధానం ఎజెండా కావాలి**




వేసవి వస్తోందంటే ఏటా నీటికి కటకటలు తప్పడం లేదు. మంచినీటికి దిక్కు ఉండడం లేదు. గత యేడాది భారీగా వర్షాలు కురిసినా ఇప్పుడు పల్లెలు, పట్టణాల్లో మళ్లీ నీటి కొరతకు సంబంధించిన ఆందోళనలు కానవస్తున్నాయి. నదీజలాల విషయంలో జాతీయ విధానం తీసుకుని రావడంలో పాలకులు విఫలమయ్యారు. దేశంలోని నదీజలాల లభ్యత, పంపకాలను పరిశీలిస్తే

జాతీయ జలవిధానం అవసరమన్న విషయాన్ని కేంద్రం గుర్తించడం లేదు. ఈ దేశంలో ఉన్న జలాలపై దేశ ప్రజలందరికి సమాన హక్కులు ఉండాలి. రైతులకు సమాన వాటా రావాలి. ఎగువ రాష్ట్రాలే నీటిని ఒడిసి పట్టుకుని దిగువ రాష్ట్రాలకు మొండిచేయి చూపే విధానం పోవాలి. లేకుంటే భవిష్యత్‌లో మరిన్ని సమస్యలు రాగలవు. అలాగే నీటిని ఒడిసి పట్టే విధానాలు విస్మరించడం వల్ల ఏటా మంచినీటి కొరతలు వేదిస్తున్నాయి. దీంతో సాగు,తాగునీటికి ఏటా కటకట తప్పడం లేదు.

జాతీయ జలవిధానం రూపొందించి

నదీ జలాల సమగ్ర వినయోగం జరిగివుంటే దేశంలో కరవు తాండవించేది కాదు. ఇప్పటికే కావేరీ జలాల విషయమై కర్ణాటక, తమిళనాడు సిగపట్లు పడుతున్నాయి. ఈ సమస్య రాగానే ఉభయారాష్ట్రాలు భగ్గుమంటున్నాయి. కృష్ణా నదీ జలాల పంపిణీలో ఉభయ తెలుగు రాష్ట్రలకూ అన్యాయం జరిగింది. కర్నాటక పైన ఆల్మట్టి, నారాయణపూర్ రిజర్వాయర్లు కట్టడంతో కిందికి చుక్కనీరు రాని పరిస్థితి ఏర్పడిరది. వరదలు వస్తే తప్ప నీరు రాని దుస్థితి ఏర్పడిరది. తాజాగా ఇప్పుడు కృష్ణాలో తాగునీటి అసవరాలకు కూడా నీరు అందని దుస్థితి ఏర్పడిరది. ఈ రకమైన వివాదాల్ని ముమ్ముందు నివారించే దిశగా కేంద్రం, ట్రిబ్యునళ్లు సహకరించాలి. తుదితీర్పు వచ్చేలోగా తెలుగు రాష్ట్రాలు సమర్థ వంతమైన వాదనతో తమ న్యాయమైన హక్కుల్ని కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇవన్నీ పరిష్కారం కావాల్సిన సమయంలో కేంద్రం కూడా సమభావనతో ఉండాలి. ఆల్మట్టి,నారాయణపూర్‌లను కట్టుకుని నీటిని వాడుకుంటున్న కర్నాటక తీరువల్ల కిందికి చుక్కనీరురాని పరిస్థితి ఏర్పడిరది. అందుకే సుప్రీం కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో ప్రస్తుతానికి అమల్లో ఉన్న బచావత్ కేటాయింపులను ప్రాజెక్టులవారీగా, రాష్ట్రాల వారీగా పుఃనపంపిణీ చేయాలని ఏపీ, తెలంగాణలు డిమాండ్ చేస్తున్నాయి. కావేరీ విషయంలో ఇదే జరిగింది. ఇప్పుడు కర్నాటక నీటిని అంతా వాడుకుంటే తమిళనాడు గతేం కానుందన్నది అందరికి తెలిసిందే. ఈ దశలో కేంద్రం నదీజలాల పంపిణీని సీరియస్‌గా తీసుకోవాలి. ఇది జాతీయ సమస్యగా చూడాలి. తక్షణ సమస్యగా పరిగణించాలి. కావేరీ, కృష్ణా వివాదాలు ముదరక ముందే ఓ నిర్ణయం తీసుకుని జాతీయ జలవిధానానికి శ్రీకారం చుట్టాలి. భవిష్యత్ యుద్ధాలకు అడ్డుకట్ట వేయాలి. తెలంగాణ సిఎం కెసిఆర్ చెప్పినట్లుగా నదీజలాల లభ్యతను దృష్టిలో పెట్టుకుని అనుసంధానానికి పూనుకోవాలి. ఎపిలో పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణాకు తరలించే బృహత్తర పథకం సాగింది. దీంతో ఆ రాష్ట్రంలో కృష్ణాడెల్టాలో సమస్య రాకుండా చూసుకున్నారు. ఇదో ఉదాహరణ మాత్రమే. అలాగే కాళేశ్వరం పూర్తయితే తెలంగాణ కూడా సస్యశ్యామలం కాగలదు. కేంద్రం వీటిని పరిశీలించి జాతీయ జలవిధానం అనుసరించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం నిల్వ ఉన్న కృష్ణానీటిని వాడుకునే సందర్భంగా ఇటీవల కృష్ణా యాజమాన్య బోర్డు తీర్పుతో అటు తెలంగాణ, ఇటు ఎపి కొంత అసహనం వ్యక్తం చేశాయి. ఉమ్మడి రాష్ట్రంలో నీరు ఎటు ఎంత పోతున్నదన్న ప్రశ్న ఉత్పన్నం కాలేదు. కానీ విభజన తరవాత ఇప్పుడు లెక్కటు పక్కాగా తీయడంతో తెలంగాణ వాటా దక్కించుకునే స్థితి వచ్చింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయిన పిమ్మట వెలువడిన ఈ తీర్పు మరింత ఎక్కువ స్థాయిలో రెండు రాష్ట్రాలనూ నష్టపరిచే రీతిలో ఉంది. కొత్త రాష్ట్రం ఏర్పడి, నదీజలాల్లో కొత్త వాటాదారు వచ్చినపుడు నదీ జలాల వాటాదారులందరికీ దామాషాగా తిరిగి తమతమ హక్కు లెంతవరకో పునర్నిర్వచించాల్సి ఉంది. అయితే ఇక్కడ ఆ న్యాయన్ని పాటించకుండా పాత రాష్ట్రంలో ఉన్న వాటాను ఇద్దరు పంచుకోవాలని చెప్పడం సరికాదు. ఎగువ రాష్ట్రలను విడిచిపెట్టి, దిగువ రాష్ట్రాలను పాత లెక్కల్లోనే తేల్చుకోమనడం అన్యాయం కాక మరోటి కాదు. దీనిని పంచుకోవాల్సి వస్తే ట్రిబ్యునల్ అవసరమే లేదు. వర్షపాతం తగ్గి, నదీజలాల లభ్యతలో

కొరత ఉండడం సాధారణంగా మారినప్పుడు అందుకు తగ్గట్టుగా న్యాయంగా, స్పష్టంగా పంపిణీ జరగాల్సిన అవసరాన్ని ట్రిబ్యునల్ గమనంలోకి తీసుకున్నట్టు లేదు. బ్రిజేష్ ట్రిబ్యునల్ లో కౌంటర్ దాఖలు చేయడం ద్వారా కేంద్రం రెండు తెలుగు రాష్ట్రాలకు అన్యాయం చేసింది. ఉమ్మడి ఏపీ విభజనతో నదీ పరీవాహక రాష్ట్రాలుగా ఉన్న మహారాష్ట్ర, కర్నాటక, తెలంగాణ, ఏపిలకు సమాన హక్కులు ఉండాలి. నీటి పంపిణీ పంచాయతీ నుంచి మహారాష్ట్ర, కర్నాటకలను ట్రిబ్యునల్ మినహాయించడం సహజ న్యాయ సూత్రాలకు, అంతర్జాతీయ నీటి చట్టాలకు పూర్తి విరుద్ధం. బ్రిజేష్ ట్రిబ్యునల్ అవలంబిస్తున్న ధోరణి, అది చేపట్టిన విచారణ మొదటి నుంచీ ఎగువ రాష్ట్రలకు అనుకూలంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకంగా సాగింది. మిగులు జలాలపై దిగువ రాష్ట్రమైన ఉమ్మడి ఏపీకి బచావత్ అవార్డు పూర్తి హక్కులు కల్పించగా బ్రిజేష్ ట్రిబ్యునల్ మిగులు జలాల్లో ఎగువ రాష్ట్రాలకు వాటా ఇచ్చి తన అశాస్త్రీయ విధానంతో ఏపీకి తీరని అన్యాయం చేసింది. ఈ అన్యాయంపై ఇంకా పేచీలు కొనసాగుతున్నాయి. నీటి లభ్యత లేని సమయంలో ఎగువ రాష్ట్రాలు తమకు కేటాయించిన నీటిని వాడుకుంటే కిందికి చుక్కరాదు. దిగువ రాష్ట్రం అనివార్యంగా నష్టపోవాల్సిందే. కొత్తగా తెలంగాణ ఏర్పడ్డ కారణంగా ఇప్పుడు నీటిని అన్ని రాష్ట్రాలు సమానంగా పంచుకునేలా తీర్పు ఉండాలి. అప్పుడే న్యాయం జరగగలదు. తెలంగాణ, ఆంధ్ర సమస్యగా ఉద్వేగాలతో ముడిపెట్టకుండా రెండు తెలుగు రాష్ట్రాలు సమన్వయంతో పని చేయాలి.

26.03.2025 బుధవారం
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక






# బీసీ వీరుల నాయకుల చరిత్ర బయటకు తీయాలి

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

బేగంపేట్ లోని హోటల్ టూరిజం ప్లాజా లో జరిగిన బీసీ కోర్ కమిటీ మీట్ కార్యక్రమలో బీసీ ఉద్యమ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. బీసీ జేఏసీ చీఫ్ కో ఆర్డినేటర్ గా సూదగాని హరిశంకర్ గౌడ్ ఎన్నికయ్యారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూన్యూస్ పేపర్ లల్లో సగం పేజీ బీసీలది అయినప్పుడు రాజ్యాధికారం వస్తది. అందరిని కలుపుకొని పోవాలి. మండలిలో బీసీ ల గురించి మాట్లాసుతుంటే బీసీ సభ్యులు వెళ్లిపోయారు. ఓసి లు అభినందించారు. కానీ వాళ్ళ లోపల ఉండేది వేరు. జేయన్ టియు ప్రొఫెసర్ కు అన్యాయం జరిగింది వీసీ తో మాట్లాడితే ఫోన్ ఎత్తలే. ప్రసన్న హరికృష్ణ కు మద్దతు తెలిపితే సస్పెండ్ చేశారు. బీసీ ల కోసం కమిట్మెంట్ తో వచ్చిన. నా పిల్లలమీద ఒట్టు. మనమీద ఉన్న ప్రేమ ఓటుగా మారినప్పుడే ఫలితం ఉంటుంది. ఉద్యమాన్ని నిలబెట్టాలంటే పరిక్కంప ను కూడా కౌగిలించుకోవడానికి సిద్ధం. స్టేట్ చీఫ్ కో ఆర్డినేటర్ అయిన సూదగాని హరిశంకర్ గౌడ్ తెల్లప్పుడూ టైమ్ ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలి. అందరు సిద్ధంగా ఉండాలి. తెలంగాణ జాతిపిత జయశంకర్ సార్ ఇదే ఫైనల్. బీసీ వీరుల నాయకుల చరిత్ర బయటకు తీయాలి. జిల్లాల కమిటీలు కూడా బలోపేతం చేయాలి. యూ ట్యూబ్ ఛానెల్ లకు వెళ్లి మాట్లాడండి. బీసీ వాదం బలపడాలి. మీడియాలో రోజు ఉండాలి. రేవంత్ రెడ్డి ఫోటో వేసి బీసీ రాజ్యాధికారం అని కొంతమంది సభ పెడుతున్నారు. అది మానుకోవాలి. సోషల్ మీడియాను విసతృతంగా వాడుకోవాలి. హరిశంకర్ గౌడ్ కు అందరు సహకరించాలి. ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంజాల జైహింద్ గౌడ్ నవ సంఘర్షణ సమితి అల్ ఇండియా చైర్మన్, వి. ప్రకాష్, వట్టె జానయ్య యాదవ్, సంగెం సూర్యా రావు, మాజీ ఎమ్ బీసీ కమిషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ ప్రజపతి, కొడెపాక కుమారస్వామి, తెలంగాణ విఠల్, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ భాగయ్య, పొఫెసర్ శ్రీనివాస్, పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న సేన ప్రెసిడెంట్ ,ప్రొఫెసర్ వెంకట రాజయ్య, ప్రసన్న హరికృష్ణ,, తమ్మడబోయిన అర్జున్, సయ్యద్ రఫీ, చెన్నోజు రవి కిరణ్, పర్వతం వెంకటేశ్వర్లు, తిరుమని నాగరాజు, వేములవాడ మధన్ మోహన చారి, ఎల్లబోయిన ఓదెలు యాదవ్, సుతారపు రంగన్న, బంధారపు నర్సయ్య గౌడ్, సిద్ధగౌని సుదర్శన్, బడే సాబ్, మల్లిఖార్జున్, గోపి రజక, డాక్టర్ సాంబ శివ గౌడ్, బొడ్డుపల్లి చంద్రశేఖర్, రాఘవేంద్ర గౌడ్, రిటైర్డ్ డీఈఓ విజయ్ కుమార్,కోట్ల వాసుదేవ్, సింగారపు రవీందర్, బీ శంకర్ ఆరె కటిక, ప్రొఫెసర్ దేవల్ల సమ్మయ్య, శంకర్ పల్లి మధు, డీఎస్ చారి, భూసారపు శ్రీనివాస్, వడ్డేపల్లి మాధవ్ మేరు, వెంకటరమణ, నాగరాజు గౌడ్, వివిధ కుల సంఘాల నాయకులు, మేధావులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ ఇంటికిక్యూ కడుతున్న ఆశావహులు

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:

తెలంగాణలో మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ అధిష్టానం అమోద ముద్ర వేసినట్టు తెలుస్తోంది. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పెద్దలు మంత్రి వర్గ విస్తరణకు సానుకూల సంకేతాలు ఇచ్చినట్టు తెలుస్తోంది. తాజా మంత్రి వర్గ విస్తరణలో కనీసం నలుగురికి మంత్రి పదవులు దక్కే అవకాశం ఉన్నట్టు సమాచారం. మంత్రి పదవులతో పాటు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులను సైతం భర్తీ చేయనున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం ఢిల్లీచేరుకున్నారు. ఆయనతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఉన్నారు. సీఎం రేవంత్ బృందం ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తో సమావేశం అయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఈ భేటీలో పాల్గొ న్నారు.కాంగ్రెస్ పెద్దలతో జరిగిన భేటీలో తెలంగాణలో తాజా రాజకీయ పరిస్థితులు, మంత్రివర్గ విస్తరణలో ఎవరికి అవకాశం కల్పించాలనే అంశాలపై చర్చించారు. దీంతో పాటు ఏప్రిల్ 24 నుంచి 26 వరకు హైదరాబాద్‌లో నిర్వహించే అంతర్జాతీయ అంతర్జాతీయ సదస్సుపై సుదీర్ఘంగా చర్చించినట్లు కాంగ్రెస్ వర్గాలు వివరించాయి. హైదరాబాద్‌లో జరిగే భారత సంవిధాన్ సమావేశాలకు సుమారు 80 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు.ఢిల్లీలో కాంగ్రెస్ కీలక నేతలతో జరిగిన భేటీలో తెలంగాణ మంత్రి వర్గ విస్తరణపై ఎక్కువగా చర్చ జరిగినట్టు నేతలు వివరించారు. ప్రస్తుతం తెలంగాణ మంత్రి వర్గంలో ఆరుగురి కి చోటు కల్పించేందుకు అవకాశం ఉంది. ప్రస్తుతానికి నలుగురికి అవకాశం కల్పించాలని భావిస్తున్నారు. మిగిలిన రెండు ఖాళీలను మరోసారి భర్తీ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై ఇప్పటికే పలుమార్లు చర్చలు జరగడంతో కూర్పుపై ఓ అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది.

**మంత్రి వర్గంలో చోటు దక్కేది వీరికే?**

2023లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో చేరిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి వర్గంలో చోటు కల్పిస్తారని ప్రచారం జరుగుతోంది. ఆయన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇప్పటికే మంత్రి వర్గంలో ఉండటంతో ఇద్దరికి అవకాశం ఇవ్వడం పై భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కాంగ్రెస్‌లో చేరే సమయంలో హామీ ఇవ్వడంతో రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి దక్కే అవకాశం ఉందని చెబుతున్నారు.పెద్దపల్లి మాజీ ఎంపీ, చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్‌కు కూడా మంత్రి పదవి దక్కుతుందని ప్రచారం జరుగుతోంది. ఎన్నికలకు ముందు పార్టీలో చేరే సమయంలో మంత్రి పదవిపై హామీ ఇచ్చినట్టు చెబుతున్నారు.నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్రెడ్డి పేరు కూడా తెరపైకి వచ్చింది. ప్రస్తుతం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి మంత్రి వర్గంలో ఎవరికి స్థానం దక్కలేదు.మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరికు కూడా మంత్రి వర్గంలో స్థానం కల్పిస్తామని ఎన్నికల ప్రచారంలో సీఎం హామీ ఇచ్చారు. తాజా విస్తరణలో ఆయనకు కూడా చోటు దక్కుతుందని కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మంత్రి వర్గంలో ఆరు ఖాళీలను భర్తీ చేస్తే ఎస్టీ, మైనార్టీవర్గాలకు చోటు దక్కనుంది.మల్రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఐలయ్య, ఆది శ్రీనివాస్, బాలూనాయక్, మురళీనాయక్, రాంచంద్రునాయక్, ప్రేమ్ సాగర్ రావు పేర్లపైన కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. డిప్యూటీ స్పీకర్‌గా లంబాడా వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు అవకాశం కల్పించనున్నారు. చీఫ్ విప్ పదవిగా ఆది శ్రీనివాస్ పేరు ప్రచారం జరుగుతోంది.

**మంత్రివర్గ విస్తరణకు పచ్చజెండా**

తెలంగాణలో కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గం కూర్పు, కార్పొరేషన్ పదవుల భర్తీపై చర్చ జరిగినట్లు పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు. అన్ని విషయాలపై లోతుగా సమాచారం తీసుకున్నారని త్వరలో అన్ని విషయాలూ కొలిక్కివస్తాయని ఆశి స్తున్నట్టు చెప్పారు. తమ నుంచి సమగ్ర సమాచారం తీసుకున్నారని తుది నిర్ణయం ఏఐ సీసీ తీసుకుంటుందని పీసీసీ అధ్యక్షుడు వివరించారు. తెలంగాణ మంత్రి వర్గ విస్తరణపై త్వరలో ప్రకటన ఉంటుందని కాంగ్రెస్ వర్గాలు వెల్లడిరచాయి.

## కాంగ్రెస్ నేత హత్య కేసు ఏడుగురి అరెస్టు


సూర్యాపేట, ప్రభాతసూర్యుడు:

సూర్యాపేట జిల్లా మిర్యాలలో మాజీ సర్పంచ్ , మండల కాంగ్రెస్ నాయకుడు మెంచు చక్రయ్య హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఈనెల 17న అధికార పార్టీ సీనియర్ నాయకుడు మెంచు చక్రయ్యను.. ఆధిపత్య పోరుతోనే కుటుంబ సభ్యులే హత్య చేశారని పోలీసులు నిర్ధారించారు. ఈ హత్యలో ప్రత్యక్షంగా ఏడుగురు, పరోక్షంగా 28 మందికి ప్రమేయమున్నట్లు పోలీసులు తేల్చారు. ఈనెల 13న గ్రామంలో జరిగిన బొడ్రాయి ఉత్సవాల్లో ప్రజలు తన మాట వినడంలేదని చక్రయ్య అల్లుడు ,సీయేసీఎస్ మాజీ ఛైర్మన్ కనకటి వెంకన్న కక్ష పెంచుకున్నాడు. ఎలాగైనా తన మామను హత్య చేయాలని కుటుంబసభ్యులతోనే పథకం పన్నాడు. హత్యకు కుటుంబ సభ్యుల మద్దతు రావడంతో అనుచరుల సాయంతో హత్యను అమలు చేశాడని సూర్యాపేట ఎస్పీ కె. నర్సింహ పేర్కొన్నారు.

# ఇకపై లైసెన్సులు రద్దు

మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:



తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఇకనుండి కఠిన చర్యలు తీసుకోకున్నట్టు పేర్కొన్నారు. పదే పదే ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడే వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయనున్నట్టు మంత్రి ప్రకటించారు. ఆ తర్వాత వాటిని ఏన్నటికీ పునరుద్ధరించమని, వారు తరువాత ఏవైనా వాహనాలు తీసుకుంటే వాటికి రిజిస్ట్రేషన్లు చేయమని హెచ్చరించారు. త్వరలోనే ప్రభుత్వం ఈ నిబంధనను అమలులోకి తీసుకు వస్తుందని, ఇందుకు సంబంధించి జీవో విడుదల చేస్తామని ఆయన వెల్లడిరచారు. మంత్రి పేర్కొన్న ఈ నిర్ణయంతో నిబంధనల పట్ల నిర్లక్ష్యంగా వహించే వారికి భారీ షాక్ తగలనుంది. ఎనిసార్లు జరిమానాలు విధించినా కొందరు తీరు మార్చుకోవడం లేదని, అలాంటి వారిపట్ల ఇలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోక తప్పడం లేదని అధికారులు చెబుతున్నారు.

## సురేఖను తప్పించి విజయశాంతి కి కాంగ్రెస్‌లో సంచలనం..?

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:



తెలంగాణలో క్యాబినెట్ విస్తరణలో భాగంగా కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేబినెట్ విస్తరణపై ఇప్పటికే కసరత్తు చేస్తున్న హై కమాండ్. సీఎం రేవంత్ రెడ్డి డిప్యుటీ సీఎం భట్టిలతో చర్చలు జరిగింది. సుదీర్ఘ చర్చల తరువాత కొత్తగా నలుగురు ఎమ్మెల్యేకు మంత్రి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, విజయశాంతి, సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు, వాకిటి శ్రీహరి పేర్లను హై కమాండ్ దాదాపు ఖరారు చేసింది. ఇందులో నలుగురు వ్యక్తులకు మంత్రి పదవి, ఇద్దరు వ్యక్తులకు డిప్యుటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఈ లిస్ట్‌లో రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి పేర్లు మంత్రులుగా దాదాపు ఖరారయ్యాయి. ఇక ఇప్పటికే ఉన్న మంత్రి వర్గం నుంచి ఇద్దరు మంత్రులకు ఉద్వాసక కల్పించే యోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ లిస్ట్‌లో మంత్రి కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు పేర్లు ప్రముఖంగా వినిస్తున్నాయి. వీళ్లిద్దరినీ మంత్రి పదవి నుంచి తొలగించి వీళ్ల స్థానంలో కొత్త మంత్రులను నియమించబోతున్నారని టాక్. ఉగాది పూర్తౌన తరువాత వీళ్లలో ఎవరెవరికి ఏ మంత్రిత్వశాఖ ఇవ్వబోతున్నారు అనేది ఫైనల్ చేయబోతోంది కాంగ్రెస్.

## టన్నెల్ నుంచి మరో డెడ్ బాడీ లభ్యం

మహబూబ్ నగర్, ప్రభాతసూర్యుడు:



శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం నుంచి మరో మృతదేహాన్ని వెలికితీశారు. సహాయక చర్యల్లో భాగంగా మంగళవారం ఉదయం మృతదేహం ఆనవాళ్లను రెస్క్యూ టీమ్ గుర్తించింది. మధ్యాహ్నానికి మట్టిని తొలగించి మృతదేహాన్ని టన్నెల్ నుంచి బయటకు తీసుకొచ్చారు. అనంతరం అధికారుల అనుమతితో నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని అంబులెన్సులో తరలించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లో మొత్తం 8 మంది చిక్కుకోగా, మూడు వారాల కిందట టన్నెల్ బోరింగ్ మేషిన్ ఆపరేటర్ మృతదేహాన్ని వెలికితీశారు. అప్పటినుంచి సహాయక చర్యలు కొనసాగించగా.. నేడు రెండో మృతదేహం ఆనవాళ్లు గుర్తించి రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమించి మరో మృతదేహాన్ని వెలికి తీసి జిల్లా ప్రభుత్వ ఆసుసత్రికి తరలించారు. మరో ఆరుగురి మృతదేహాలు వెలికి తీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. కన్వేయర్ బెల్ట్ కు 50 మీటర్ల దూరంలో మృతదేహం లభ్యమైంది. మినీ హిటాచి తో మట్టి తవ్వుతుండగా మృతదేహం ఆనవాళ్లు కనిపించగా కొన్ని గంటలపాటు శ్రమించి టీమ్ వెలికితీసింది.ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 3 లక్షల 20 వేల ఎకరాల ఆయకట్టుకు నీరందించేందుకు శ్రీశైలం ఎడమ గట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ) సొరంగం ప్రాజెక్టును 2005లో ప్రారంభించారు. అప్పటినుంచి ప్రభుత్వాలు మారుతున్నా, పనులలో పురోగతి లభించింది. శ్రీశైలం, దేవరకొండల నుంచి రెండువైపులా టన్నెల్ బోరింగ్ మేషిన్లతో 44 కిలోమీటర్ల పొడవున్న టన్నెల్ మార్గాన్ని తవ్వుకుంటూ వస్తున్నారు. కానీ సున్నితమైన ప్రాంతం, నీళ్లు రావడం, బురద ఏర్పడుతండటంతో తవ్వకాలకు పలుమార్లు ఆటంకాలు తలెత్తడంతో రెండు దశాబ్దాలు కావొస్తున్నా టన్నెల్ పనులు పూర్తి కాలేదు. ఇప్పటివరకు దేవరకొండ వైపు నుంచి 23.51 కిలోమీటర్లు పూర్తికాగా, అటు శ్రీశైలం జలాశయం నుంచి 13.95 కిలోమీటర్లు టన్నెల్ పనులు పూర్తయ్యాయి. మిగిలిన 9.5 కిలోమీటర్ల దూరం సొరంగాన్ని పూర్తి చేసి సాగునీరు, తాగునీరు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఫిబ్రవరి 18న ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు మళ్లీ చేపట్టగా, శ్రీశైలం వైపు నుంచి 14వ కిలోమీటరు వద్ద సొరంగం లోపల పైకప్పు కూలడంతో ఈ మార్గం మూసుకుపోయి లోపల 8 మంది చిక్కుకుపోయారు. ఫిబ్రవరి 22న ఈ ఘటన జరిగింది. వాస్తవానికి ఆ సమయలో టన్నెల్ లో 50 మంది వరకు ఉండగా, టీబీఎంకు వేరే వైపున ఉన్నవారు రెండు కిలోమీటర్ల దూరం పరిగెత్తి ప్రాణాలు కాపాడుకున్నారు. అక్కడి నుంచి లోక్ ట్రైన్‌లో ప్రయాణించి సొరంగం నుంచి బయటకు వచ్చేశారు. సొరంగంలో జరిగిన ప్రమాదంపై అధికారులకు సమాచారం అందించారు. ఆరోజు నుంచి సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. నెల రోజులు దాటినా కేవలం ఇద్దరి మృతదేహాలు వెలికితీయగా, మరో ఆరుగురి ఆచూకీ మార్చి 25 మధ్యాహ్నాం నాటికి లభ్యం కాలేదు.

# నిర్లక్ష్యంగా ట్రాక్టర్ డ్రైవింగ్?

- ప్రమాదంలో 15 మంది మృతి
- డ్రైవర్ కు పదేళ్ల కారాగార శిక్ష

యాదాద్రి, ప్రభాతసూర్యుడు:

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపి 15 మంది ప్రాణాలు పోవడానికి మరో 17 మంది క్షతగాత్రులు కావడానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్, మరో వ్యక్తికీ 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ నల్లగొండ జిల్లా రెండవ అదనపు సెషన్స్ కోర్టు జడ్జ్ తీర్పునిచ్చారు. శిక్షతోపాటు ఒక్కొక్కరికి 5 వేల రూపాయల జరిమానా విధించారు. 2018 సంవత్సరంలో వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధి వేములకొండ వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా పంటను, వ్యవసాయ సామాగ్రిని తరలించడానికి మాత్రమే ఉపయోగించాల్సిన ట్రాక్టర్ ను చట్టబద్ధంగా వ్యవసాయ కార్మికులను తరలించడానికి ఉపయోగించడమే కాకుండా ట్రాక్టర్ ను నిర్లక్ష్యంగా, జాగ్రత్తగా నడిపినట్లు మోపబడిన ఆరోపణలు రుజువు కావడంతో ఎస్సీ ఎస్టీ ద రెండవ అదనపు సెషన్స్ కోర్టు ఇద్దరు నిందితులకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చింది.

## బాలానగర్ లో హిట్ అండ్ రన్

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు::



బాలానగర్ లో కారును మద్యం మత్తులో నడిపించి కీర్తి (19)అనే యువతిని ఢీ కొట్టిన ఘటన జరిగింది. బాలా నగర్ పోలీస్ స్టేషన్ పరిధి ఐడిపిఎల్ చౌరస్తా లో మద్యం మత్తులో (ఫార్చునర్) కారు ను డ్రైవ్ చేస్తూ యువతి ని ఢీ కొట్టాడు. ఆక్సిడెంట్ చేసి కారును ఆపకుండా అతివేగంతో వెళ్లిపోయాడు. సిగ్నల్ వద్ద గల ట్రాఫిక్ పోలీసులు అలెర్ట్ అయ్యారు. ఫతే నగర్ సిగ్నల్ లో కారును ఆపి డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. మద్యం మత్తులో ఆక్సిడెంట్ చేసిన వ్యక్తి బల్కం పెట్ కు చెందిన గొగం అనిల్ (35)గా గుర్తించారు. యువతి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాలా నగర్ పోలీసులు కేసు నమోదు చేసారు.

## వేడినీళ్ల బకెట్ లో పడి చిన్నారి మృతి

మేడ్చల్, ప్రభాతసూర్యుడు:



జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదవశాత్తు వేడి నీళ్లు కాస్తున్న హీటర్ బకెట్ లో పడి నాలుగేళ్ల చిన్నారి బన్నీ మృతి చెందాడు. బాలాజీ నగర్ హనుమాన్ దేవాలయం వద్ద నివాసం ఉండే తన సోదరుడి ఇంట్లో ఘటన చోటు చేసుకున్నట్లు బాలుడు తండ్రి నరసింహ తెలిపారు. కుటుంబ సమేతంగా నిన్న తన సోదరుడు ఇంటికి వెళ్లగా ఉదయాన్నే వేడి నీళ్లు కాస్తున్న హీటర్ బకెట్లో బాలుడు అకస్మాత్తుగా పడిపోయాడు. వేడినీళ్లలో పడిపోవడంతో బాలుడు ఒళ్లంతా తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు బాలుడిని హుటాహుటిన స్థానికంగా ఉండే ప్రైవేటు ఆసుపత్రికి తరలించడం చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తీసుకురాగా చికిత్స పొందుతూనే బాలుడు మృతి చెందినట్లు వైద్యులకు ధ్రువీకరించారు. ఈ ఘటనపై బాలుడు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న జవహర్ నగర్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. చిన్నారి మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో నేత కార్మికుడు రాజు ఆత్మహత్య

**ఆర్థిక ఇబ్బందులు అప్పులే కారణం అంటున్న కుటుంబ సభ్యులు**

రాజన్న సిరిసిల్ల, ప్రభాతసూర్యుడు:



తంగళ్ళపల్లి ఇందిరమ్మ కాలనీలో నేత కార్మికుడు పర్కిపల్లి రాజు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆర్థిక ఇబ్బందులు అప్పుల బాధలే కారణమని కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు. నేత కార్మికుడు రాజు గతరాత్రి బాత్ రూమ్ క్లీన్ చేసే యాసిడ్ సేవించడంతో కుటుంబ సభ్యులు వెంటనే సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈరోజు ప్రాణాలు కోల్పోయారు. మృతునికి భార్య పద్మ, కొడుకు రాకేష్, కూతుర్లు మౌనిక, ప్రియాంక ఉన్నారు. నేత పనితో రాజు ముగ్గురు పిల్లలు గల కుటుంబాన్ని పోషించుకుంటుండగా ఇటీవల చేతి నిండా పని లేక చేసిన అప్పులు తీర్చే మార్గం కానరాక ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. కుటుంబ పెద్ద ఆత్మహత్యతో కన్నీరుమున్నీరుగా విలపించారు కుటుంబ సభ్యులు.

## ఇంటి తలుపులు తీసుకుపోయిన మునిసిపల్ సిబ్బంది

భూపాలపల్లి, ప్రభాతసూర్యుడు:

మున్సిపాలిటీ సిబ్బంది అక్రమంగా తీసుకొని పోయిన తమ ఇంటి తలుపులను తమకు ఇవ్వకుంటే కలెక్టర్ కార్యాలయం ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 11 వ వార్డు పెద్ద కుంటపల్లి తండాకు చెందిన వాంకుడోత్ హునా నాయక్ అన్నారు. పెద్ద కుంటపల్లిలో తాము గత 30 ఏళ్ల క్రితం ములుగు జిల్లాలోని రామచంద్రపురం నుండి బ్రతుకుతెరువు కోసం పెద్ద కుంటపల్లికి వచ్చి, మేకల కాపరిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానన్నారు. 30 ఏళ్ల నుండి ఇప్పటివరకు ఏ అధికారి వచ్చి కూడ తమను ఇంటి పన్ను అడగలేదన్నారు. మున్సిపాలిటీ అధికారులు వాంకుడోతు హునా నాయక్ పేరు మీద రూ. 20వేల ఇంటి పన్ను ఉన్నదని, ఇందులో రూ. 5,500 కడితే చాలని, మిగతావి మరో 6 నెలల తర్వాత కట్టవచ్చని చెప్పారన్నారు. వెంటనే నేను అప్పు తెచ్చి రూ. 5,500 కట్టానన్నారు. ఆ తర్వాత వచ్చి ఇంకా రూ. 15 వేల ఇంటి పన్ను ఉన్నదని, ఈ పన్ను కట్టకుంటే ఇంట్లో సామాన్లు జప్తు చేసుకుంటామని చెప్పి, వెంటనే పదిమంది తన ఇంట్లోకి వెళ్లి ఇంట్లో ఉన్న బియ్యం, ఇతర పాత్రలు కింద పారబోసి, తమ ఇంటి తలుపును తీసుకొని వెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క రోజు కూడా మున్సిపాలిటీ అధికారులు వచ్చి తాను మున్సిపాలిటీకి ఇంటి పన్ను బాకీ ఉన్నానని చెప్పలేదని, కనీసం ఎలాంటి నోటీసులు కూడా ఇవ్వలేదన్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల తీరుపై సుప్రీం అసహనం

**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు:**



తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణలో భాగంగా ప్రతివాదులపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కౌంటర్ దాఖలు చేయడానికి ఇంకా ఎంత టైం ఇవ్వాలి, ఇంకా ఎన్ని రోజులు గడువు ఇవ్వాలంటూ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తయిందా అని జడ్జి జస్టిస్ గవాయి చురకలు అంటించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు పిటిషన్ తదుపరి విచారణను సుప్రీం ధర్మాసంన ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. ఆ విచారణలో ప్రతివాదుల వాదనలు వినే అవకాశం ఉంది.టిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరపున లాయర్ సుందరం వాదనలు వినిపించారు. టిఆర్ఎస్ నుంచి గెలిచి అధికారం ఉందని కాంగ్రెస్ పార్టీలో చేరారని స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదని... ఒక ఎమ్మెల్యే అయితే కాంగ్రెస్ టికెట్ మీద లోకసభ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారని బీఆర్ఎస్ నేత పిటిషన్ పై వాదనలు వినిపించారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఏం నిర్ణయం తీసుకుంటారు, ఫిర్యాదులపై 4 వారాల్లో షెడ్యూల్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కానీ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు కూడా ఇవ్వలేదు. ధర్మాసనం జోక్యం చేసుకున్నాక నామమాత్రంగా నోటీసులిచ్చారు. మూడు వారాల్లో రిప్లై ఇవ్వాలని ఫిబ్రవరి 13వ తేదీన స్పీకర్ నోటీసులు జారీ చేశారు. నెల రోజులు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోవలేదు. మేం చేసిన ఫిర్యాదుకు ఏడాది గడుస్తున్నా స్పీకర్ షెడ్యూల్ చేయలేదు. యధేచ్ఛగా ఫిరాయింపులు జరుగుతున్నా, ఫిర్యాదులు అందుకున్న స్పీకర్ చర్యలు తీసుకోవడం లేదని' కౌశిక్ రెడ్డి పిటిషన్ పై సీనియర్ లాయర్ సుందరం వాదనలు వినిపించారు.ఫిర్యాదు వచ్చి ఎన్ని రోజులు అవుతుందని ధర్మాసనం ప్రశ్నించింది. కాలయాపన చేసే విధానాలు మానుకోవాలని, ఎమ్మెల్యేల పదవీకాలం పూర్తయ్యేవరకు కాలయాపన చేస్తారా అంటూ సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ప్రతివాదులను ప్రశ్నించింది. ఇలాంటి కేసుల్లో రాజ్యాంగ ధర్మాసనాలు కొన్ని తీర్పులు ఇచ్చాయని, ఫిర్యాదులపై పలానా సమయంలో తేల్చాలని తీర్పులు చెప్పలేమని జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి రాయలేమని, వాటిని కాదని ఈ అంశంలో ఎలా ముందుకు వెళ్లగలమని వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌లో తెలంగాణ ప్రభుత్వం, స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శి, పార్టీ మారిన ఎమ్మెల్యేలు ప్రతివాదులుగా ఉన్నారు. మరోవైపు ఎమ్మెల్యేలకు గూడెం మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లకు సైతం సుప్రీంకోర్టు ధర్మాసనం ఇటీవల నోటీసులు జారీ చేసింది. అయితే తాము పార్టీ మారదలేదని, కొందరు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని కొందరు ఫిరాయింపు ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చుకున్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన నోటీసుల గడువు ముగిసినా స్పందించకపోవడంతో స్పీకర్ మార్చి 25లోపు వివరణ ఇవ్వాలని సూచించింది. కానీ ఎమ్మెల్యేలపై ఏం చర్యలు తీసుకున్నారు, పిటిషన్లపై స్పీకర్ వైఖరిపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.



## 14 ఏళ్లుగా పెండిరగ్‌లోనే ఘట్కేసర్ ఫ్లై ఓవర్
# ఎట్టకేలకు నిధులు మంజూరు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

గత 14 సంవత్సరాలుగా పెండిరగ్‌లో ఉన్న ఘట్కేసర్ ఫ్లై ఓవర్ పనులు ఇకపై శరవేగంగా ముందుకు సాగనున్నాయి. అయితే, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా 14 ఏళ్లుగా పెండిరగ్‌లో ఉన్న ఘట్ కేసర్ ఫ్లైఓవర్ పనులను ప్రారంభించాలని డిప్యూటీ సీఎంకు మాజీ మంత్రి మల్లారెడ్డి వినతిపత్రం సమర్పించారు. అయితే, మల్లారెడ్డి వినతిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పనులు ప్రారంభించేందుకు రూ.50 లక్షల నిధులు మంజూరు చేశారు దీంతో మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జస్టిస్ వర్మ ఇంట్లో నగదు రికవరీ అంశంపై చర్చ

**అఖిలపక్ష సమావేశానికి రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ పిలుపు**

**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు:**



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీ స్థాయిలో నగదు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. దీనిపై ప్రతిపక్ష నాయకులు తీవ్రంగా స్పందించారు. ఈ వ్యవహారంపై నిష్పాక్షికంగా దర్యాప్తు జరగాలని కొందరు డిమాండు చేయగా జస్టిస్ వర్మను అభిశంసించాలని మరికొందరు సూచించారు. ఇది చాలా పెద్ద విషయమని, న్యాయవ్యవస్థపై ప్రజల నమ్మకం దెబ్బతిన్నదని ఆప్ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ సోమవారం అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో వర్మ ఇంట్లో నగదు రికవరీ అంశంపై చర్చించేందుకు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ అఖిలపక్ష సమావేశానికి పిలుపునిచ్చారు.ఈ వ్యవహారం తీవ్రమైనదిగా చైర్మన్ అభివర్ణించారు. ఈ అంశంపై సభలో అధికార, ప్రతిపక్ష నాయకులతో చర్చలు జరిపినట్లు చెప్పారు. వారి సూచనల మేరకు అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. 'జస్టిస్ వర్మ విషయంపై చర్చించేందుకు ఈరోజు సాయంత్రం 4:30 గంటలకు అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశాను' అని మంగళవారం రాజ్యసభలో చైర్మన్ అన్నారు. ఈ సమస్య చాలా తీవ్రమైనదని, ఈ అంశంపై ఫ్లోర్ లీడర్లతో చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.



# ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతం

**చత్తీస్‌ఘడ్, ప్రభాతసూర్యుడు:**

బీజాపూర్`దంతెవాడ జిల్లాల సరిహద్దు అటవీప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో మూడు మావోయిస్టుల మృతదేహాలను భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనస్థలం వద్ద ఒక 303 రైఫైల్,12 బోర్ రైఫైల్, మందుగుండు సామగ్రి, ఇతర ఆయుధాలు,నిత్యావసర వస్తువుల స్వాధీనం చేసుకున్నారు.ఎదురుకాల్పుల్లో 25లక్షల రివార్డ్ ఉన్న సుధీర్ ఏసుధాకర్ ఏమురళి కూడా మృతి చెందాడు. సుధీర్ఏ సుధాకర్ ఏమురళిపై 25 లక్షల రివార్డ్ ఉంది. స్వస్థలం తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా. మిగతా ఇద్దరినీ గుర్తించాల్సి ఉందని,సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని పోలీసులు వెల్లడిస్తున్నారు.



# తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ దాదాపు ఖరారు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

ఆశలపల్లకిలో దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు పరిశీలనలో నలుగురి పేర్లు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వాకిటి శ్రీహరి,గడ్డం వివేక్, సుదర్శన్ రెడ్డిల పేర్లు దాదాపు ఖరారు. మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావులను తొలగించి విజయశాంతికి, ప్రేమ్ సాగర్ రావులకు అవకాశం ఇస్తారంటూ జోరుగా ప్రచారం. మరో రెండు మంత్రి పదవులను హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాల కింద ఒకరికి మైనారిటీ,ఎస్టీ కోటా కింద పెండిరగ్ పెట్టనున్నట్లు సమాచారం.



# యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక సిద్ధం చేయాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,, ప్రభాతసూర్యుడు:**

కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు సమకూర్చాలి. రైతులకు అవగాహన కల్పించాలి.యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కొనుగోలు కమిటీ సభ్యులను కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జిల్లా కొనుగోళ్ల కమిటీ సభ్యులు, అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ధాన్యం పూర్తిగా పరిపక్వతకు వచ్చిన తర్వాతనే హార్వెస్ట్ చేసేలా రైతులకు, హార్వెస్టింగ్ మిషన్ ఆపరేటర్లకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కోతలకు సంబంధించి రెవెన్యూ గ్రామాల వారీగా నిర్దిష్ట ప్రణాళిక ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తూకపు యంత్రాలు, తేమను కొలిచే యంత్రాలు, గన్ని సంచులు, తార్పాలీన్ కవర్లు వంటివి సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పుడు ఉన్న ప్యాడి క్లీనర్ లతో పాటు మరో 15 ప్యాడి క్లీనర్ లను కొనుగోలు చేయాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు తర్వాత వెన్ వెంటనే వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. రైతుకు సకాలంలో సొమ్ము అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సన్న, దొడ్డు రకాల ధాన్యాలు వేరువేరు ప్రదేశాల్లో ఉండేలా చూడాలని సూచించారు. ఎండాకాలం దృశ్య రైతులకు నీడ, తాగునీటి సౌకర్యం ఉండేలా చూడాలని తెలిపారు. సిబ్బంది కొనుగోలు రిజిస్టర్ ను అందుబాటులో ఉంచుకోవాలని, పకడ్బందీగా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. తేమ యంత్రాన్ని నీడలోనే ఉండేలా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది: వీహెచ్

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

డీలిమిటేషన్ పై స్పందించిన తెలంగాణ సీనియర్ కాంగ్రెస్ నేత వీహెచ్ డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు. అన్ని రాజకీయ పక్షాలు డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా సంఘీభావం ప్రకటించాలన్న వీహెచ్ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో నియోజకవర్గాల పునర్విభజన డీలిమిటేషన్ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో ఇటీవల చెన్నైలో వివిధ రాజకీయ పక్షాలతో అఖిలపక్ష సమావేశం కూడా జరిగింది. డీలిమిటేషన్‌ను మరో 25 ఏళ్లు స్తంభింపజేయాలని దక్షిణాది రాష్ట్రాల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ చేస్తే ఉత్తరాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల సంఖ్య గణనీయంగా పెరిగి, దక్షిణాది రాష్ట్రాల్లో తగ్గే ప్రమాదం ఉందని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన కాకుండా ఎవరికీ నష్టం జరగని రీతిలో శాస్త్రీయ విధానం కనుగొనే వరకు డీలిమిటేషన్ ప్రక్రియను వాయిదా వేసేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ అంశంపై తాజాగా తెలంగాణకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ పీసీసీ అధ్యక్షుడు వి. హనుమంతరావు స్పందించారు. దేశంలో జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం నిర్వహించబోయే డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పక్షాలు సంఘీభావం ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పరిక్షా విధానం పై పూర్తిగా అవగాహన తెచ్చుకో ప్రిపరేషన్ ప్రారంభించాలి

- సివిల్ సర్వీసెస్ పై అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

**సిద్దిపేట , ప్రభాతసూర్యుడు:**



పట్టుదల స్పష్టమైన లక్ష్యం నిర్దిష్టమైన ప్రణాళికతో కృషి చేస్తే సివిల్ సర్వీసెస్ పరీక్షలు సులభంగా పాస్ కావచ్చు జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేట లోని తెలంగాణ స్కిల్ మరియు నాలెడ్జ్ సెంటర్ మరియు కెరీర్ అండ్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో సివిల్ సర్వీసెస్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి ముఖ్య అతిధిగా పాల్గొని సివిల్ సర్వీస్ ప్రిలిమినరి పరీక్ష, మెయిన్స్ పరీక్షలలో ఉండే పేపర్లు మార్కుల విధానము, ఇంటర్వ్యూ కు ఎలా సిద్ధం అవ్వాలి, రిఫరెన్స్ పుస్తకాలుగా ఏమీ ఉపయోగపడతాయి, నోట్స్ తయారు చేసుకునే విధానం గురించి సుమారు రెండు గంటలపాటు సమగ్రంగా వివరించారు. పట్టుదల, స్పష్టమైన లక్ష్యం, నిర్దిష్టమైన ప్రణాళికతో కృషి చేస్తే సివిల్ సర్వీసెస్ పరీక్షలు సులభంగా పాస్ కావచ్చు అని అన్నారు. డిగ్రీ తర్వాత విద్యార్థులకు ఎలాంటి కెరీర్ ఎంచుకోవాలో కొంత గంధగోళంగా ఉంటదని ఇప్పుడే స్పష్టమైన ఆలోచనతో కెరీర్ ప్లాన్ చేసుకోవాలన్నారు. యూపిఎస్సి సివిల్ సర్వీస్ పరీక్షలకు కు సిద్ధం అవలేకునేవారు. ప్రిలిమ్స్, మెయిన్స్ మరియు ఇంటర్వ్యూ 3 స్టేజ్ లకు ప్రిపేర్ కావాలన్నారు. పరిక్షా విధానం పై పూర్తిగా అవగాహన తెచ్చుకో ప్రిపరేషన్ ప్రారంభించాలన్నారు. వీలైతే కోచింగ్ తీసుకోవడం లేకపోతె సొంతగా ప్రిపేర్ కావాలన్నారు. బట్టీ పద్ధతిలో కాకుండా విషయ పరిజ్ఞానం పెంచుకొని దానిని పరీక్షలలో ఎలా రాయాలో ప్రాక్టీస్ చేయాలన్నారు. సబ్జెక్ట్ పరిజ్ఞానం, భాష పైన పట్టు తెచ్చుకుంటే తెలుగులో నైన మెయిన్స్ మరియు ఇంటర్వ్యూలో రానించవచ్చని అన్నారు. ప్రతీ రోజు వార్త పత్రికలు చదువాలని, సోషల్ మీడియా కు దూరంగా ఉండాలని, తప్పులు లేకుండా అక్షరాలను స్పష్టంగా రాయడం ప్రాక్టీస్ చెయ్యాలని, ఇప్పటికే విజయం సాధించిన వారి సక్సెస్ స్టోరీస్ చదువాలని, ప్రామాణిక పుస్తకాలను చదువాలని అన్నారు. స్వయంగా తాను సివిల్స్ పరీక్షకు ఎలా ప్రిపేరై మొదటిసారే ఎలా విజయం సాధించింది విద్యార్థులను ఆకట్టుకునేలా వివరించి వారిలో స్ఫూర్తిని నింపారు. అలాగే డిగ్రీ కాలేజ్ విద్యార్థుల కొరకు సివిల్ సర్వీస్ ప్రిపేర్ అవడానికి అవుసరమైన బుక్స్ ను అందిస్తానని తెలిపారు. అనంతరం విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. డిగ్రీ విద్యార్థుల కోసం అమూల్యమైన సమయాన్ని కేటాయించి సివిల్ సర్వీసెస్ పై అవగాహన కల్పించినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత మరియు అధ్యాపకులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కెరీర్ అండ్ గైడెన్స్ సెల్ మరియు టీ.ఎస్.కే.సి కోఆర్డినేటర్ డాక్టర్ జె. ఉమామహేశ్వరి , కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.అయోధ్య రెడ్డి, డాక్టర్ గోపాల సుదర్శనం, డాక్టర్ సి.హెచ్ మధుసూదన్, పరిపాలన అధికారి సులేమాన్, పిట్ల దాసు, డా.లీలావతి, మహేష్‌తో పాటు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి ఫలితం

- హుస్నాబాద్ కి శాతవాహన యూనివర్సిటీ
- ఇంజనీరింగ్ కాలేజి మంజూరు చేస్తూ జీవో నెంబర్ 18 ద్వారా తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు:**

పెద్దపల్లి సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి మేరకు శాతవాహన యూనివర్సిటీ కి హుస్నాబాద్ లో ఇంజనీరింగ్ కాలేజి, యూనివర్సిటీ కి లా కాలేజి మంజూరు. శాతవాహన యూనివర్సిటీ కి ఇంజనీరింగ్ కాలేజి,లా కాలేజి మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ధన్యవాదాలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్. హుస్నాబాద్ కు శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి మంజూరు కావడం పట్ల హుస్నాబాద్ ప్రజల హర్షం. హుస్నాబాద్ కి శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజి తీసుకొచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపిన హుస్నాబాద్ ప్రజలు. శాతవాహన విశ్వవిద్యాలయం 2025`2026 విద్యా సంవత్సరం నుండి హుస్నాబాద్‌లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ స్థాపనకు అడ్మినిస్ట్రేటివ్ అనుమతి ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. ః. ఁవఇష్ఠ అూఇ` ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 3 ః.ఁవఇష్ఠ` ఎ మరియు 4 ః.ఁవఇష్ఠ `ఇఅఇ ప్రతి ప్రోగ్రామ్‌లో 60 మంది విద్యార్థులను తీసుకుంటారు. హుస్నాబాద్‌లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ శాతవాహన యూనివర్సిటీ నిర్మాణానికి రూ.44.12 కోట్ల రూపాయలు మంజూరు.

ప్రభాత సూర్యుడు
26.03.2025 బుధవారం
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక





# ఉత్కంఠ పోరులో పంజాబ్ కింగ్స్ విజయం

## 11 పరుగుల తేడాతో గుజరాత్ పై గెలుపు .... అద్భుతంగా బౌలింగ్ చేసిన వైశాఖ్

ఐపీఎల్ 2025లో భాగంగా గుజరాత్ టైటాన్స్తో జరిగిన ఉత్కంఠ పోరులో పంజాబ్ కింగ్స్ విజయం సాధించింది. 11 పరుగుల తేడాతో పంజాబ్ గెలుపొందింది. 244 పరుగుల లక్ష్యాన్ని చేధించే క్రమంలో గుజరాత్.. 232 పరుగులు చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 232 పరుగులు చేసింది. గుజరాత్ బ్యాటింగ్లో సాయి సుదర్శన్ (74) పరుగులతో ఒంటరి పోరాటం చేసినప్పటికీ వృథా అయ్యాయి. జాస్ బట్లర్ (54), చివర్లో రుథర్ ఫర్డ్ (46) పోరాడారు. శుభ్ మన్ గిల్ (33) పరుగులు చేశాడు. ఒక దశలో గుజరాత్ టైటాన్స్ గెలుస్తుందని అనుకున్నప్పటికీ.. ఇంపాక్ట్ ప్లేయర్గా బరిలోకి దిగిన విజయ్ కుమార్ వైశాఖ్ అద్భుత బౌలింగ్ వేశాడు. గుజరాత్ బ్యాటర్లు పరుగులు చేయకుండా కట్టడి చేశాడు. పంజాబ్ బౌలర్లలో అర్ష్దీప్ సింగ్ 2 వికెట్లతో అద్భుతంగా బౌలింగ్ చేశాడు. మార్కో జన్సన్, మ్యాక్స్వెల్ తలో వికెట్ తీశారు. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్.. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 243 పరుగులు చేసింది. పంజాబ్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ 97* పరుగులతో చెలరేగాడు. 42 బంతుల్లో 9 సిక్సులు, 5 ఫోర్లతో 97 పరుగులు చేశాడు. చివరలో శశాంక్ సింగ్ 16 బంతుల్లో 44 పరుగులతో చెలరేగాడు. అంతకుముందు.. ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య (47) మంచి ఆరంభాన్ని అందించాడు. మార్కస్ స్టోయినీస్ 20, ఒమర్జాయ్ 16 పరుగులు చేశారు. గుజరాత్ టైటాన్స్ బౌలింగ్లో సాయి కిషోర్ 3 వికెట్లు పడగొట్టాడు. కగిసో రబాడ, రషీద్ ఖాన్ తలో వికెట్ సంపాదించారు.

# శ్రేయాస్ అయ్యర్ విధ్వంసం, శశాంక్ సింగ్ మెరుపు దాడి...

## మోదీ స్టేడియంలో పరుగుల సునామీ!



- ఐపీఎల్ లో నేడు గుజరాత్ టైటాన్స్ × పంజాబ్ కింగ్స్
- టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న గుజరాత్
- 20 ఓవర్లలో 5 వికెట్లకు 243 పరుగులు చేసిన పంజాబ్
- 42 బంతుల్లో 97 పరుగులు చేసిన శ్రేయాస్ అయ్యర్
- 16 బంతుల్లో 44 రన్స్ కొట్టిన శశాంక్

ఐపీఎల్ 18వ సీజన్ లో పరుగుల మోత మోగుతోంది. దాదాపు అన్ని జట్లు దూకుడుగా ఆడేందుకు ప్రాధాన్యమిస్తున్నాయి. ఇవాళ పంజాబ్ కింగ్స్ కూడా గుజరాత్ టైటాన్స్ పై అటాకింగ్ గేమ్ ఆడింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన గుజరాత్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. దాంతో మొదట బ్యాటింగ్ కు దిగిన పంజాబ్ జట్టు అహ్మదాబాద్ లోని నరేంద్ర మోదీ స్టేడియంలో పరుగుల సునామీ సృష్టించింది. నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 243 పరుగులు చేసింది. ముఖ్యంగా పంజాబ్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ విధ్వంసక ఇన్నింగ్స్ తో అలరించాడు. అయ్యర్ 42 బంతుల్లో 5 ఫోర్లు, 9 సిక్సర్లతో 97 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. చివరి ఓవర్లో అతడికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. దాంతో సెంచరీ సాధించే అవకాశం చేజారింది. పవర్ గేమ్ కు ప్రాధాన్యత ఇచ్చిన అయ్యర్, భారీ సిక్సర్లతో గుజరాత్ బౌలర్లను హడలెత్తించాడు.మరో ఎండ్ లో శశాంక్ సింగ్ సుడిగాలి ఇన్నింగ్స్ తో ఆకట్టుకున్నాడు. గత సీజన్ లో తన ఆట గాలివాటం కాదని నిరూపించుకుంటూ శశాంక్ సింగ్ రెచ్చిపోయాడు. కేవలం 16 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులతో అజేయంగా 44 పరుగులు చేశాడు. ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్ శశాంక్ సింగ్ ఏకంగా 5 ఫోర్లు బాదాడు. ఆ ఓవర్ విసిరింది మహ్మద్ సిరాజ్. అంతకుముందు, పంజాబ్ ఇన్నింగ్స్ ఆరంభంలో ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య దూకుడుగా ఆడి 23 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సులతో 47 పరుగులు చేశాడు. అజ్మతుల్లా ఒమర్జాయ్ 16, మార్కస్ స్టొయినిస్ 20 పరుగులు చేశారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో సాయి కిశోర్ 3, రబాడా 1, రషీద్ ఖాన్ 1 వికెట్ తీశారు.

## సెంట్రల్ కాంట్రాక్ట్‌లో

# రోహిత్, విరాట్‌కు డిమోషన్

### త్వరలో బీసీసీఐ వార్షిక సెంట్రల్ కాంట్రాక్ట్‌లు



దేశవాళీ క్రికెట్ ఆడనందున టీమ్?ఇండియా యంగ్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్?ను బీసీసీఐ గతేడాది సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించింది. అయితే ఇటీవల కాలంలో శ్రేయస్ దేశీయ టోర్నీలు, అంతర్జాతీయ క్రికెట్?లో అదరగొడుతున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో 243 రన్స్ బాది భారత్ తరఫున ఎక్కువ పరుగులు చేసిన బ్యాటర్?గా నిలిచాడు. ఈ క్రమంలో శ్రేయస్ సెంట్రల్ కాంట్రాక్ట్?ను బీసీసీఐ మళ్లీ పునరుద్ధరించనున్నట్లు తెలుస్తోంది. ఏ ఆటగాడు అయినా సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాలోకి రావాలంటే ఒక నిర్దిష్ట క్యాలెండర్ ఇయర్?లో మూడు టెస్టులు లేదా 8 వన్డేలు లేదా 10 టీ20లు ఆడాలి. శ్రేయస్ అయ్యర్ ఈ సీజన్ లో 11 మ్యాచ్?లు ఆడాడు. కాబట్టి సెంట్రల్ కాంట్రాక్ట్?లో అతడ్ని తీసుకోవచ్చని తెలుస్తోంది. అయితే టీమ్?ఇండియా హెడ్ కోచ్ గంభీర్, బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వంటివారు అంగీకారం తెలిపితేనే శ్రేయస్?కు బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కే అవకాశం ఉంది.భారత మహిళల జట్టు సెంట్రల్ కాంట్రాక్ట్?లను బీసీసీఐ సోమవారం ప్రకటించింది. మరికొద్ది రోజుల్లో టీమ్ ఇండియా పురుషుల జట్టు కేంద్ర కాంట్రాక్ట్?ను ప్రకటించే అవకాశం ఉంది. ఏం కేటగిరీలో ఉన్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, జడేజా అంతర్జాతీయ టీ20లకు గుడ్ బై చెప్పేశారు. దీంతో వారి సెంట్రల్ కాంటాక్ట్ కేటగిరీ కేటాయింపులపై బీసీసీఐ సమాలోచనలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. బుమ్రాను %A%ం కేటగిరీలో కొనసాగించే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఏ కేటగిరీలో ఉన్న అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్?కు గుడ్ బై చెప్పేశాడు. దీంతో అతడిని సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి తప్పించే అవకాశం ఉంది. అలాగే టీమ్?ఇండియా ఆల్ రౌండర్ అక్షర్ పటేల్ వన్డే, టీ20ల్లో రెగ్యులర్ ప్లేయర్?గా ఉన్నాడు. ఇప్పటివరకు 14 టెస్టులు కూడా ఆడాడు. అన్ని ఫార్మాట్లలోనూ బ్యాట్ , బాల్?తో ఫర్వాలేదనిపిస్తున్నాడు. ఈ క్రమంలో అక్షర్ పటేల్?ను బీ కేటగిరీ నుంచి ఏకి ప్రమోట్ చేసే అవకాశం ఉంది. యంగ్ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ తన గ్రేడ్ బీ కాంట్రాక్ట్ నుంచి పదోన్నతి పొందుతాడా లేదా చూడాలి. ఈ క్యాలెండర్ ఇయర్?లో 7 టెస్టులు ఆడిన పేసర్ ఆకాశ్ దీప్, 3 మ్యాచ్?లు ఆడిన సర్ఫరాజ్ ఖాన్?ను గ్రూప్ సీలో చేర్చే అవకాశం ఉంది. బోర్డర్గావస్కర్ ట్రోఫీలో రాణించిన నితీశ్ కుమార్ రెడ్డి కూడా ఈ సారి సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కించుకునేందుకు అవకాశం ఉంది. శార్దుల్ ఠాకూర్, రుతురాజ్ గైక్వాడ్ గతేడాది సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కించుకున్నారు. కానీ ఈ ఏడాది వారు సెంట్రల్ కాంట్రాక్ట్ పొందేందుకు కనీస మ్యాచ్?లను ఆడలేదు. దీంతో వారికి ఈ ఏడాది సెంట్రల్ కాంట్రాక్ట్?లు దక్కుతాయా లేదా అనేది ఆసక్తికరంగా మారింది.

# ఫస్ట్ మ్యాచ్‌లోనే అదరగొట్టిన విప్రాజ్



*లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఉత్తర్‌ప్రదేశ్ కుర్రాడు విప్రాజ్ నిగమ్ ఆల్‌రౌండ్ ప్రతిభతో ఆకట్టుకున్నాడు. బౌలింగ్‌లో కీలకమైన మార్‌క్రమ్ వికెట్ తీయడం సహా బ్యాటింగ్‌లోనూ ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో దిల్లీ క్యాపిటల్స్ ఒక వికెట్ తేడాతో విజయం సాధించింది. లఖ్?నవూతో ఆడిన మ్యాచ్ దిల్లీ క్యాపిటల్స్ ప్లేయర్ విప్రాజ్‌కు ఐపీఎల్ అరంగేట్రం మ్యాచ్. తొలి గేమ్?లోనే జట్టును ఆదుకొని విజయపథంలో నడిపించాడు. 210 లక్ష్య ఛేదనలో దిల్లీ ఓ దశలో 113 పరుగులకే 6 వికెట్లు చేజార్చుకుంది. ఈ దశలో 13 ఓవర్‌లో విప్రాజ్ బరిలోకి దిగి కేవలం 15 బంతుల్లోనే 39 పరుగులు బాది లఖ్‌నవూ బౌలర్లను టెన్షన్ పెట్టాడు. రవి బిష్ణోయ్ వంటి అంతర్జాతీయ స్థాయి స్పిన్నర్‌ను సునాయాసంగా ఎదుర్కొని, అతడి ఓవర్లలో బౌండరీలను బాదాడు. ఈ క్రమంలో అశుతోష్‌తో కలిసి కీలకమైన 55 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. యూపీకి చెందిన విప్రాజ్‌ను ఈసారి జరిగిన మెగా వేలంలో దిల్లీ జట్టు రూ.50 లక్షలకు కొనుగోలు చేసింది. ఈ యంగ్ ప్లేయర్ 2024 యూపీ టీ20 టోర్నీ సీజన్‌లో మెరుపులు మెరిపించి దిల్లీ ఫ్రాంచైజీని ఆకర్షించాడు. యూపీ ఫాల్కన్స్ తరఫున 12 మ్యాచ్‌లు ఆడి 20 వికెట్లు తీశాడు. ఇక దేశవాళీలో 2024-25 సీజన్‌లో తొలిసారి ఉత్తర్?ప్రదేశ్ జట్టు అన్ని ఫార్మాట్లకు ఎంపిక అయ్యాడు. మూడు ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు, ఐదు లిస్ట్-ఏ గేమ్‌లు, 8 టీ20లు ఆడాడు.బంగాల్?పై ఆడిన రంజీ మ్యాచ్‌లో నిగమ్ తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు కీలక వికెట్లను తీశాడు. వీరిలో అంతర్జాతీయ ఆటగాడు వృద్ధిమాన్ సాహా వికెట్ కూడా ఉంది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో కూడా కీలకమైన రెండు వికెట్లు కూల్చాడు. మూడు రంజీ మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీశాడు. ఇక సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఏడు మ్యాచ్‌ల్లో 8 వికెట్లు పడగొట్టాడు. 2024 కర్నల్ సీకే నాయుడు ట్రోఫీ ఫైనల్‌లో రాణించి అండర్-23 జట్టులో చోటు సంపాదించాడు. 2004లో జన్మించిన విప్రాజ్ తొలుత అండర్-19 వరకు బ్యాటర్‌గానే ఉన్నాడు. ఆ తర్వాత అతడు క్రమంగా లెగ్‌స్పిన్ బౌలింగ్‌లో రాటుదేలాడని టీమ్‌ఇండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ తెలిపాడు. బంతిపై చాలా కృషి చేసి మంచి టర్నింగ్ సాధించాడని వెల్లడిరచాడు. బ్యాటింగ్‌లో కూడా విప్రాజ్ భారీ షాట్లు ఆడటానికి ఏమాత్రం వెనుకంజ వేయడని పేర్కొన్నాడు. అతడి హిట్టింగ్ సామర్థ్యం చూసి తనకు ఆశ్చర్యం వేసిందని చెప్పాడు.*

# ఇంపాక్ట్ ప్లేయర్ తో స్కోరుపై ప్రభావం లేదు

# ఇంపాక్ట్ ప్లేయర్ నియమంపై ఎంఎస్ ధోని



*ఐపీఎల్‌లో 5 సార్లు చెన్నై సూపర్ కింగ్స్‌ను ఛాంపియన్‌గా నిలిపిన ఎంఎస్ ధోని ఇంపాక్ట్ ప్లేయర్ నియమావళిపై ఆసక్తికరమైన కామెంట్స్ చేశాడు. ఈ రూల్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి వివాదాస్పదంగా మారుతోంది. ఇది మ్యాచ్‌లో మజాను తీసుకొస్తుందని కొందరు అభిప్రాయపడుతుంటే... ఇది ఆల్‌రౌండర్లకు నష్టం కలిగిస్తుందని మరికొందరు విమర్శిస్తున్నారు. ధోనీ అభిప్రాయం ప్రకారం, ఐపీఎల్‌లో భారీ స్కోర్లకు ఇంపాక్ట్ ప్లేయర్ కారణంగా కాదు, ఇదంతా ఆటగాళ్ల మానసిక మార్పే కారణమని అని ధోనీ అన్నాడు. ఈ ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ తమకు ఎలాంటి ప్రయోజనం కలిగించలేదని తేల్చి చెప్పాడు. తాను ఇంపాక్ట్ ప్లేయర్ అనే భావన కూడా లేదని వివరించారు. జియో-హాట్‌స్టార్‌లో 'ది ఎంఎస్డీ ఎక్స్‌పీరియన్స్'లో మాట్లాడిన ఎంఎస్ ధోని, ''ఇంపాక్ట్ ప్లేయర్ నియమం అమలులోకి వచ్చినప్పుడు, ఆ సమయంలో దాని అవసరం లేదని నేను భావించాను. ఈ నియమం కొన్నిసార్లు మాత్రమే హెల్ప్ అవుతుంది. కానీ ఎక్కువగా అలా జరగదు. నేను ఇప్పటికీ వికెట్ కీపింగ్ చేస్తున్నాను కాబట్టి, నేను ఇంపాక్ట్ ప్లేయర్ కాదు. నేను ఫీల్డింగ్‌లో కూడా ఉండాలి'' అని అన్నారు. ఐపీఎల్‌లో ఇప్పుడు పెద్ద స్కోర్లు రావడానికి ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ మాత్రమే కారణం దాని ఎంఎస్ ధోని అభిప్రాయపడ్డాడు. ఆయన ఏమన్నారంటే... 'చాలామంది ఇంపాక్ట్ ప్లేయర్ రూల్ వల్ల ఐపీఎల్‌లో పెద్ద స్కోర్లు వస్తున్నాయని భావిస్తున్నారు. కానీ నా అభిప్రాయం ప్రకారం, ఆటగాళ్ల మానసిక స్థితి, పరిస్థితుల కారణంగా ఇలా జరుగుతోంది. ఒక అదనపు బ్యాట్స్‌మన్ అంత రన్స్ చేయడు, అదనపు బ్యాట్స్‌మన్ ఉన్నందున జట్లకు కాస్త వెసులుబాటు ఉంటుంది. బ్యాట్స్‌మన్లు ఎక్కువగా ఆడుతున్నారు. వారి ఉండటం వల్ల జట్టు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ' అని అన్నారు.ముంబై ఇండియన్స్‌తో ఉన్న పోటీ గురించి అడిగిన ప్రశ్నకు ఆయన, 'బ్యాట్స్‌మన్‌గా నేను అన్ని జట్లపై రన్స్ చేయాలనుకుంటున్నాను. జట్టుకు నా అవసరం ఎలా ఉందో దాని ప్రకారం నేను బ్యాటింగ్ చేయడానికి ప్రయత్నిస్తాను'అని అన్నారు. ఇంపాక్ట్ ప్లేయర్ నియమం ప్రకారం, కెప్టెన్ ప్లేయింగ్ 11తో పాటు 5 సబ్‌స్టిట్యూట్ ప్లేయర్లను ఎంచుకుంటాడు. మ్యాచ్ సమయంలో, కెప్టెన్ ప్లేయింగ్ 11 నుంచి ఒక ఆటగాడిని మార్చడానికి సబ్‌స్టిట్యూట్ ప్లేయర్లలో ఒకరిని ప్లేయింగ్ 11లో చేర్చవచ్చు. కెప్టెన్ బౌలర్‌ను తీసి బ్యాట్స్‌మన్‌ను, బ్యాట్స్‌మన్‌ను తీసి బౌలర్‌ను కూడా తీసుకురావచ్చు.*





# క్రేజీ ఫొటోలను షేర్ చేసిన షాలిని

షాలిని పాండే తెలుగు, తమిళం, హిందీ సినిమాల్లో నటించి మెప్పించింది. ఈ బ్యూటీ 1993 సెప్టెంబర్ 23న మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జన్మించింది. జబల్‌పూర్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఇంజనీరింగ్ పూర్తి చేసిన షాలిని, చిన్నప్పటి నుంచి నటనపై ఆసక్తితో సినిమాల్లోకి వచ్చింది. ఇంజనీరింగ్ చదువుతున్న రెండవ సంవత్సరం నుంచే ఆమె నాటకాల్లో నటించడం ప్రారంభించింది. షాలిని పాండే 2017లో విజయ్ దేవరకొండ నటించిన తెలుగు చిత్రం అర్జున్ రెడ్డి ద్వారా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో ఆమె ప్రీతి అనే పాత్రలో నటించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమా భారీ విజయం సాధించడంతో షాలినికి విశేష గుర్తింపు లభించింది. తెలుగు మాట్లాడడం రానప్పటికీ, ఈ చిత్రంలో తన పాత్రకు ఆమె స్వయంగా డబ్బింగ్ చెప్పుకుంది. అర్జున్ రెడ్డి తర్వాత షాలిని తెలుగులో మహానటి, 118, ఇద్దరి లోకం ఒకటే, నిశ్శబ్దం వంటి చిత్రాల్లో నటించింది. ఆమె తమిళ సినిమా 100% కాదల్ లో కూడా కనిపించింది. హిందీలో జయేష్‌భాయ్ జోర్దార్, మహారాజ్ చిత్రాలతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. మహారాజ్ చిత్రంలో ఆమె నటన, ముఖ్యంగా రొమాంటిక్ సన్నివేశాల్లో ఆమె నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే షాలిని. రెగ్యులర్ గా తన గ్లామరస్ ఫోటోలను పంచుకుంటూ ఉంటుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ కొన్ని క్రేజీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు తెగ వైరల్ అవుతున్నాయి.

# 'కన్నప్ప' నుంచి రఘుబాబు పోస్టర్ విడుదల



టాలీవుడ్ కథానాయకుడు మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప'పై భారీ హైప్ నెలకొంటోంది. ఈ ఎపిక్ మూవీ ఏప్రిల్ 25న థియేటర్లోకి రాబోతోంది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు ఈ చిత్రాన్ని నిర్మించగా.. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన కన్నప్ప పోస్టర్లు, టీజర్లు, పాటలు సినిమా మీద అంచనాల్ని పెంచేశాయి. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో కన్నప్ప టీం ప్రమోషన్స్‌ను మరింతగా పెంచేసింది. ఈ క్రమంలో నేడు రఘుబాబు పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. కన్నప్ప చిత్రంలో రఘుబాబు 'మల్లు' అనే ఓ పాత్రను పోషించారు. ఈ కారెక్టర్‌ను రివీల్ చేస్తూ వదిలిన పోస్టర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. రఘుబాబు ఈ పోస్టర్లో ఆగ్రహంగా కనిపిస్తున్నారు. చూస్తుంటే ఏదో యాక్షన్ సీన్ కి రెడీ అవుతున్నట్టుగా కనిపిస్తోంది. ఇప్పటికే శివయ్యగా అక్షయ్ కుమార్, పార్వతీ మాతగా కాజల్ అగర్వాల్, రుద్రుడిగా ప్రభాస్, మహదేవ శాస్త్రిగా మోహన్ బాబు పాత్రలకు సంబంధించిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ట్రైలర్‌ను రిలీజ్ చేసేందుకు కన్నప్ప టీం సంసిద్ధం అవుతోంది. ఏప్రిల్ 25న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ చేయబోతోన్నారు.



# 'రాబిన్‌హుడ్ డెఫినెట్ గా ఆడియన్స్ అందరికీ నచ్చుతుంది: శ్రీలీల

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్ తో నిర్మించారు. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిధి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీలీల విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**రాబిన్‌హుడ్ లో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో నా పాత్ర పేరు నీరా వాసుదేవ్. ఫారిన్ నుంచి ఇండియా వచ్చిన అమ్మాయిగా కనిపిస్తాను. తను తన సొంత ప్రపంచంలో ఉంటుంది. ఈ ప్రపంచమంతా తన చుట్టూనే ఉంటుందని అనుకుంటుంది. ఈ క్యారెక్టర్ చాలా క్యూట్ అండ్ బబ్లీగా ఉంటుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది.

**మొదట ఈ సినిమాకి రష్మిక గారిని అనుకున్నారు కదా.. తర్వాత మీరు ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

వరుస రిలీజ్ తర్వాత నా ఎడ్యుకేషన్ కోసం కొంత గ్యాప్ తీసుకోవాలని అనుకున్నాను. అలాంటి సమయంలో వెంకి గారు కాల్ చేశారు. నిజానికి రష్మిక గారికి చాలా నచ్చిన క్యారెక్టర్ ఇది. డేట్స్ కుదరకపోవడం వల్ల చేయలేదు. పుష్ప షూటింగ్లో కలిసినప్పుడు ఆల్ ది బెస్ట్ చెప్పారు. నాకు కూడా చాలా నచ్చి చేశాను.

**నితిన్ గారితో రెండోసారి కలిసి వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

నితిన్ గారితో వర్క్ చేయడం చాలా కంఫర్టబుల్ గా ఉంటుంది. చాలా ప్రశాంతంగా ఉంటుంది. ఆయన ఫ్యామిలీ పర్సన్ లాగా ఉంటారు. సినిమాపై టీమంతా చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాం. మాకు చాలా టైం దొరికింది. చాలా క్వాలిటీతో ఈ సినిమాని ఆడియన్స్ ముసుకు తీసుకొస్తున్నాం. సినిమాని ఆడియన్స్ మంచి హిట్ చేస్తారనే నమ్మకం ఉంది. ఈ సినిమాతో నితిన్ గారు నాది హిట్ పెయిర్ అవుతుందనే నమ్మకం ఉంది.

**వెన్నెల కిషోర్ గారు, రాజేంద్రప్రసాద్ గారు ట్రాక్ గురించి?**

వెన్నెల కిషోర్ గారు రాజేంద్రప్రసాద్ గారి ట్రాక్ షూట్ చేస్తున్నప్పుడే పడి పడి నవ్వాము. ఇందులో వెన్నెల కిషోర్ గారి కామెడీని చాలా ఎంజాయ్ చేశాను. మా ఇద్దరి మధ్య వచ్చే సీన్స్ కూడా హిలేరియస్ గా ఉంటాయి. మొన్న సినిమా చూసినప్పుడు కూడా విపరీతంగా ఎంజాయ్ చేశాం. రాజేంద్రప్రసాద్ గారి గురించి మనం చెప్పాల్సిన అవసరం లేదు. ఇందులో కామెడీ అదిరిపోతుంది. ఇంత ఫన్ ఉన్న సినిమాని నా కెరీర్లో ఇప్పటివరకు చేయలేదు. నా కెరీర్లో కంప్లీట్ ఫన్ ఎంటర్టైనర్ గా నిలిచే సినిమా ఇది.

**మైత్రి మూవీ మేకర్స్ గురించి?**

నేను మైత్రి ఫ్యామిలీ లో ఉన్నానని చెప్పకోవడం చాలా గర్వంగా ఉంటుంది. వారి బ్యానర్ లో నటించడం చాలా ఆనందంగా ఉంది. చాలా మంచి ప్రొడ్యూసర్స్. చాలా కంఫర్టబుల్ గా చూసుకుంటారు ఇంట్లో సినిమా చేస్తే ఎలా ఉంటుందో అంత హ్యాపీగా ఉంటుంది.



## విజయ్ దేవరకొండ చేతుల మీదుగా

# 'హోం టౌన్' ట్రైలర్

ఇంట్రెస్టింగ్ వెబ్ సిరీస్ హోం టౌన్ స్ట్రీమింగ్‌కి రెడీగా ఉంది. మన ఇంటి చుట్టు అల్లుకున్న జ్ఞాపకాలు, బంధాల నేపథ్యంతో ఈ వెబ్ సిరీస్ రూపొందింది. రాజీవ్ కనకాల, ఝాన్సీ, ప్రజ్వల్ యాద్మ, సాయిరామ్, అనీ, అనిరుధ్, జ్యోతి కీలక పాత్రల్లో నటించిన ఈ వెబ్ సిరీస్ కు శ్రీకాంత్ రెడ్డి పల్లే దర్శకత్వం వహించారు. నవీన్ మేడారం, శేఖర్ మేడారం నిర్మించారు. ఏప్రిల్ 4వ తేదీ నుంచి హోం టౌన్ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు రాబోతోంది. ఈ వెబ్ సిరీస్ ట్రైలర్ ను హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు. హోం టౌన్ ట్రైలర్ తనకు బాగా నచ్చిందని చెప్పిన విజయ్.. వెబ్ సిరీస్ టీమ్ కు తన బెస్ట్ విశెస్ అందించారు. హోం టౌన్ వెబ్ సిరీస్ ట్రైలర్ ఎమోషన్, ఎంటర్ టైన్ మెంట్ తో ఆకట్టుకుంది. ఉపాధి కోసం సొంతూర్లను వదిలి వచ్చినా, ఆ జ్ఞాపకాలను మాత్రం మర్చిపోలేం. మళ్లీ ఆ జ్ఞాపకాలను గుర్తు చేసేలా ట్రైలర్ ఉంది. జ్యోతి ఫొటో స్టూడియో జీవనోపాధిగా ఉన్న రాజీవ్ కనకాల.. తన కొడుకు శ్రీకాంత్ (ప్రజ్వల్ యాద్మ)ను విదేశాల్లో చదివించి గొప్ప స్థాయిలో చూడాలనుకుంటాడు. కానీ శ్రీకాంత్ ఫ్రెండ్స్ తో సరదాగా గడిపే ఓ సగటు మధ్య తరగతి కుర్రాడు, అతనికి చదువుల మీద శ్రద్ధ ఉండదు. ఇక్కడే కుటుంబంలో సంఘర్షణ ఏర్పడుతుంది. తండ్రి కోరుకున్నట్లు శ్రీకాంత్ విదేశాల్లో చదివేందుకు ఒప్పుకున్నాడా లేదా, కొడుకును విదేశాల్లో చదివించేందుకు మధ్య తరగతి తండ్రి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నాడు అనేది హోం టౌన్ వెబ్ సిరీస్ ట్రైలర్ లో ఆసక్తికరంగా చూపించారు.

# ఘనంగా "జయహో రామానుజ" సినిమా సాంగ్స్ రిలీజ్ ఈవెంట్



లయన్ డా. సాయి వెంకట్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న సినిమా "జయహో రామానుజ". ఈ చిత్రాన్ని సుదర్శనం ప్రొడక్షన్స్ లో సాయి ప్రసన్న, ప్రవల్లిక నిర్మిస్తున్నారు. అమెరికా నటి జో శర్మ హీరోయిన్ గా నటిస్తుండగా..సుమన్, ప్రవల్లిక ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా త్వరలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ, సంస్కృత భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తాజాగా ఈ చిత్ర సాంగ్స్ రిలీజ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ముత్యాల రాందాస్ మాట్లాడుతూ లయన్ సాయి వెంకట్ నాకు మంచి మిత్రులు. ఆయన జయహో రామానుజ వంటి గొప్ప సినిమాను రూపొందించడం సంతోషంగా ఉంది. పాన్ ఇండియా భాషల్లో తెలుగు, తమిళ, మలయాళ,కన్నడ, హిందీ, సంస్కృతంలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారంటే ఇది చిన్న సినిమా అనకూడదు. ఈ చిత్రాన్ని గ్రాండ్ గా రిలీజ్ చేయడంలో మా వంతు సపోర్ట్ చేస్తాం. జయహో రామానుజ సాయి వెంకట్ కు మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా అన్నారు. నిర్మాత, సినీ జర్నలిస్ట్ సురేష్‌కొండేటి మాట్లాడుతూ "జయహో రామానుజ" సాంగ్స్ లాంఛ్ లో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఈ సినిమా మంచి విజయం సాధించి సాయి వెంకట్ గారికి గొప్ప పేరు తీసుకురావాలని కోరుకుంటున్నా. ఈ రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న సాయివెంకట్ గారికి శుభాకాంక్షలు అందిస్తున్నా అన్నారు.

# పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన అమీజాక్సన్

బాలీవుడ్ నటి అమీ జాక్సన్ మరోసారి తల్లైంది. పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని అమీ జాక్సన్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. బాబుకు ఆస్కార్ అలెగ్జాండర్ వెస్ట్‌విక్ అని పేరు పెట్టినట్లు తెలిపింది. ఈ మేరకు భర్త, బిడ్డతో దిగిన ఫొటోను పంచుకుంది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు, అభిమానులు అమీ జాక్సన్ జంటకు కంగ్రాట్స్ చెబుతూ పోస్టులు పెడుతన్నారు. కాగా, అమీ జాక్సన్ సినిమాల్లోకి వచ్చే ముందు మోడల్‌గా రాణించింది. 2010లో తమిళంలో 'మద్రాస్‌పట్టణం' మూవీతో చిత్రపరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత బాలీవుడ్‌లో ప్రతీక్ బబ్బర్ సరసన 'ఏక్ దీవానా థా'తో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. 2014లో తెలుగులో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటించిన 'ఎవడు' చిత్రంలో నటించింది. ఆ తర్వాత 2018లో సూపర్‌స్టార్ రజనీకాంత్ రోబో 2. చిత్రంతో మరింత గుర్తింపు తెచ్చుకుంది. అలాగే చియాన్ విక్రమ్ 'ఐ'మూవీలోనూ మెరిసింది. ప్రస్తుతం అమ్మడు తెలుగు సినిమాలకు దూరమైంది. గతేడాది ఆగస్టులో తన ప్రియుడు, హాలీవుడ్ నటుడు ఎడ్ విస్ట్‌విక్‌ను రెండో వివాహం చేసుకుంది. దక్షిణ ఇటలీలోని 16వ శతాబ్దం నాటి కాస్టెల్లో రోకో కోటలో ఆమె ఎడ్ వెస్ట్‌విక్‌ను మనువాడిరది. అమీజాక్సన్ గతంలో జార్జ్ పనయోట్టు అనే బిజినెస్‌మెన్‌తో ప్రయాణం నడిపి.. 2019లో ఎంగేజ్‌మెంట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఆ తర్వాత పెళ్లి కాకుండానే ఓ బిడ్డకు జన్మనించింది. వీరి ప్రేమ ఎక్కువ కాలం నిలువలేదు. చివరకు 2022లో పనయోట్టుతో తనబంధం ముగిసిందని ప్రకటించింది. అప్పటి నుంచి కుమారుడు ఆండ్రెస్‌తో ఒంటరిగానే ఉంటూ వచ్చింది. ఆ తర్వాత అమీ జాక్సన్ హాలీవుడ్ స్టార్ వెస్ట్‌విక్‌తో ప్రేమలో పడిరది.



Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Tirumala Nagar Colony, Police Lane, Amberpet, Hyderabad-500 013 Telangana.
Editor: CHERUKU UPENDAR, Publication at HAMSA PUBLICATIONS, H.No: 7-83/2, Hanuman Nagar Colony, Kuntloor, Abdullapurmet Mandal, Hayath Nagar, Pin:501505, Rangareddy District/Hyderabad City, Telangana. E-mail: prabhathasuryudunewsdesk@gmail.com RNI: TELTEL12215